


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 335, పేజీలు - 08

సోమవారం, ఏప్రిల్ 28, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## తెలంగాణకు విలన్ నెంబర్ 1 కాంగ్రెస్ పార్టీ

**- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

- వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, ఎదురైన అవమానాలు ప్రస్తావించిన గులాబీ బాస్
- పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అద్భుతంగా నిర్మించామని వ్యాఖ్య.
- అమరవీరులకు నివాళి, వరంగల్ గడ్డ ప్రాశస్త్యంపై వ్యాఖ్యలు

**వరంగల్ (ప్రశ్న న్యూస్)** 'తెలంగాణ రాష్ట్ర సాధనకు నేను ఒక్కడిగా మొదలయ్యా. 25 ఏళ్ల కిందట ఈ గూలాబీ జెండా రాష్ట్రంలో ఎగిరింది. కన్నతల్లి, పుట్టిన ఊరు మనకు స్వర్గం లాంటిదని' మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో ఆదివారం (ఏప్రిల్ 27న) నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభలో పార్టీ అధినేత కేసీఆర్ మాట్లాడుతూ 'మనల్ని అవమానించారు, ఎగతాళి చేశారు. కానీ ఈ గులాబీ జెండా వందలాది మంది బలిదానాలు, ఎందరో త్యాగాలతో మన లక్ష్యమైన రాష్ట్రం సాధించుకున్నాం. రాష్ట్రాని సాధించుకున్నాక ప్రజల ఆశీర్వాదంతో అద్భుతమైన తెలంగాణను తీర్చిదిద్దాం. నేడు బీఆర్ఎస్ రజతోత్సవ సభను వరంగల్ వేదికగా ఎల్కతుర్తిలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది.వరంగల్ గడ్డకు ప్రత్యేకత ఉంది. రాణి రుద్రమదేవి ఏలిన గడ్డ, సమ్మక్క సారక్క నడయాడిన నేల, బమ్మెర పోతన కవితలు రాసిగ గడ్డ. అమరవీరులకు నివాళి అర్పిస్తున్నారు. 1969లో మూగబోయిన తెలంగాణ నినాదాన్ని మన గులాబీ జెండా మళ్లీ పైకెత్తింది. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశీర్వాదంతో జలదృశ్యంలో బీఆర్ఎస్ పార్టీ పుట్టింది. ఈ పార్టీ పదవుల త్యాగాలతో పుట్టింది. ఉద్యమం నుంచి వెనక్కి మళ్లితే, ఉద్యమ జెండా దించినా నన్ను రాళ్లతో కొట్టి చంపండి అని చెప్పా. ఆపై పంచాయతీ ఎన్నికల్లో, సిద్దిపేట ఎన్నికల్లో నన్ను గెలిపించారు. దశాబ్దాలుగా కృష్ణా, గోదావరి నీళ్ల కోసం ఎంతో పోరాటం చేశాం. ఆనాడు కాంగ్రెస్, టీడీపీ నేతలు పదవుల కోసం పెదవులు మూశారు.తెలంగాణ కోసం అవసరమైన ప్రతి సందర్భంలో పదవులకు రాజీనామా చేసింది

2లో..

## కాంగ్రెస్ హామీల అమలుపై కేసీఆర్ ప్రశ్నల వర్షం

- ఎన్నికల హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని కేసీఆర్ విమర్శలు
- రుణమాఫీ, పింఛన్లు, రైతు భరోసా హామీలపై నిలదీసిన గులాబీ అధినేత
- ఉచిత బస్సు పథకంపై వ్యంగ్యాస్త్రాలు, ప్రజలను మోసం చేశారని వ్యాఖ్య
- 420 హామీలిచ్చి, బాండ్ పేపర్లు రాసిచ్చి నిలబెట్టుకోలేదని విమర్శ



**వరంగల్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ హయాంలో ఇవ్వని హామీలను సైతం నెరవేర్చితే, కాంగ్రెస్ నేతలకు మాత్రం ఇచ్చిన హామీలు నెరవేర్చే దమ్ము లేదని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఎల్కతుర్తిలో నిర్వహించిన బహిరంగసభలో కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కాదు, కేసీఆర్ అమలు చేసినవి కూడా ఆపేశారని విమర్శించారు. 7500 కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతుల నుంచి ధాన్యం కొన్నాం. ఎన్నికల్లో చెప్పలేదు, హామీ ఇవ్వకున్నా మేం రైతు బంధు ఇచ్చాం. కంటి వెలుగు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లాంటి పథకాలతో ఆడబిడ్డల తల్లిదండ్రులకు సహకారం అందించాం. ప్రజల అవసరాలు చూసి మేం పథకాలు తెచ్చాం. 20 నుంచి 25 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వచ్చేలా చేశాం. ఐటీ రంగంలో 7 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి. గురుకులాలతో ఉన్నత విద్య అందించాం. తెలంగాణలో

2లో..



## నేను మాట ఇస్తున్నా.. న్యాయం జరుగుతుంది

- పహల్గామ్ దాడిపై ప్రధాని సంచలన వ్యాఖ్యలు
- ఉగ్రదాడిపై ఆగ్రహంతో రగిలిపోతున్న యావత్తు దేశం
- మన్ కీ బాత్‌లో మరోసారి మాట్లాడిన ప్రదాని మోదీ
- ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతుందన్న ప్రధాని

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కశ్మీర్‌లో గతవారం జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి స్పందించారు. 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో దేశాన్ని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ పహల్గామ్ దాడి ఉగ్రవాదుల అసహనానికి, పిరికితనానికి నిదర్శనమని పేర్కొన్నారు. 'కశ్మీర్‌లో మళ్లీ శాంతి నెలకుంటోంది పాఠశాలలు, కళాశాలలు ఉల్లాసంగా ఉన్నాయి, గతంలో ఎన్నడూ లేనంత వేగంగా అభివృద్ధి పనులు జరిగాయి, ప్రజాస్వామ్యం బలపడుతోంది, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది, ఆదాయాలు పెరుగుతున్నాయి, యువతకు కొత్త అవకాశాలు వచ్చాయి. ఈ అభివృద్ధిని దేశం, జమ్మూ కశ్మీర్ శత్రువులు భరించలేకపోయారు' అని ప్రధాని చెప్పారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చిన వారినైనా, ఏ భాష మాట్లాడే వారినైనా, ఏ భారతీయుడినైనా ఏప్రిల్ 22 నాటి ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసిందని ప్రధాని అన్నారు. 'ఉగ్రదాడి ఫోటోలను చూసిన ప్రతి భారతీయుడి రక్తం ఆగ్రహంతో మరిగిపోతోంది' అని చెప్పారు. ప్రపంచం మొత్తం భారత్‌తో ఉందని ప్రధాని పేర్కొన్నారు. 'బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని



2లో..

## ప్రధాని రాక వేళ మారుతున్న చంద్రబాబు లెక్కలు

**- అమరావతిలో కీలక ప్రకటన**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాజధాని అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. అమరావతి పనుల ప్రారంభం కోసం ప్రధాని మోదీ మే 2న రానున్నారు. ఇందు కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. రోడ్ షో ఏర్పాటు చేసారు. రైతులు ప్రధానికి అరుదైన స్వాగతం పలికేందుకు సిద్ధం అవు తున్నారు. ప్రధాని సభలో అమరావతి రైతులకు ప్రత్యేకంగా అవకాశం కల్పిస్తున్నారు. బహిరంగ సభలోనూ ప్రధాని ప్రసంగించనున్నారు. కాగా, ప్రధాని పర్యటన వేళ రాజధాని లో చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త లెక్కలతో ముందుకు వెళ్తున్నారు.

### ప్రధాని రాక వేళ

ప్రధాని మోదీ మే 2న అమరావతి పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తాజాగా ఢిల్లీలో ప్రధానితో సీఎం చంద్రబాబు కలిసిన సమయంలో అమరావతి ప్రణాళికలను వివరించారు. ఆ సమయంలోనే పీఎం మోదీ అమరావతిలో జపాన్ 'మియావాకి' విధానం అమలు చేయాలని సూచించారు. ఇక, ఇటు అమరావతి విస్తరణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పుడున్న 54 వేల ఎకరాలకు తోడు అద నంగా 44,676 ఎకరాలు సమీకరించనున్నారు. దీనికోసం మూడు మండలాల పరిధిలో 11 గ్రామాలను గుర్తించారు. కొత్తగా సేకరించే గ్రామాలతో కలిపి రాజధాని ప్రాంతం మొత్తం లక్ష ఎక రాలకు చేరుకుంటుంది. వారం రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. గుంటూ రు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు సమీకరణకు నోటిఫికేషన్ ఇవ్వగానే సిఆర్‌డిఎ సమీకరణ ప్రక్రియ చేపట్టనుంది.

### ప్రధానితో భేటీ

అమరావతి రాజధానిగా ప్రకటించిన సమయంలో 2015లో తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి

2లో..

## కేసీఆర్ కడుపంతా విషమే

**- కాంగ్రెస్ మంత్రులు తీవ్ర విమర్శలు**

- కేసీఆర్ కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరించారన్న పొంగులేటి
- రాష్ట్ర అప్పులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపణ
- అధికారం పోయిన అక్కసుతోనే కేసీఆర్ విమర్శలు చేస్తున్నారన్న మంత్రి సీతక్క
- కేసీఆర్‌లో ఇంకా గర్వం తగ్గలేదన్న జూపల్లి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ రజతోత్సవ సభలో చేసిన ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని, ఆయన ప్రసంగంలో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపించడం తప్ప



2లో..

## ఇక మీరు ఫార్మ్ హౌస్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకోండి

**- కేసీఆర్ వ్యాఖ్యలపై రాజాసింగ్ స్పందన**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో చేసిన

2లో..



## వారికి జైలుశిక్ష, జరిమానా

**- పాక్ జాతీయులకు భారత్ మరో బిగ్ షాక్**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ సంబంధాలు తీవ్రంగా క్షీణించాయి. ఈ దాడికి ప్రతీకారంగా పాక్‌పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ–సీసీఎస్

2లో..



## అటారీ-వాఘూ బోర్డర్ వద్ద భావోద్వేగ దృశ్యాలు

**- తల్లులను వీడి పాక్ వెళ్లిపోయిన పిల్లలు**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య రాకపోకలపై విధించిన ఆంక్షలు పలు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపాయి. పాకిస్థానీ భర్తలను వివాహం చేసుకున్న భారతీయ మహిళలు, తమ పిల్లలతో సహా పాకిస్థాన్‌కు తిరిగి వెళ్లేందుకు

2లో..

## తెలంగాణ తదుపరి సీఎస్‌గా కె. రామకృష్ణారావు నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- రాష్ట్రంలో భారీగా అధికారుల బదిలీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణ ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఏప్రిల్ 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు.

2లో..

## కీలక నిర్ణయం తీసుకున్న టీటీడీ

**- మే 1 నుంచి సిఫార్సు లేఖల బ్రేక్ దర్శనాలు రద్దు**



**తిరుమల (ప్రశ్న న్యూస్)** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వేసవి సెలవులు కావటంతో తిరుమల కొండకు భక్తుల తాకిడి ఎక్కువైంది. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ చర్యలు తీసుకుంటోంది. శ్రీవారి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతోంది. వేసవి సెలవుల రద్దీ నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవారి దర్శనానికి

2లో..

## నేను మాట ఇస్తున్నా.. న్యాయం జరుగుతుంది

నేను హామీ ఇస్తున్నాను. ఈ దాడి వెనుక ఉన్నవారు కఠినమైన శిక్ష అనుభవించక తప్పదు ఉగ్రవాదులు, వారి మాస్టర్లు కశ్మీర్‌ను నాశనం చేయాలనే కుట్రను పన్నారు' అని పేర్కొన్నారు. "ఉగ్రవాదంపై మేము సాగిస్తోన్న యుద్ధానికి 140 కోట్ల మంది భారతీయుల ఐక్యతే అత్యంత పెద్ద బలం ఇదే మన నిర్ణాయక పోరాటానికి బలమైన పునాది. ఈ సవాల్‌ను ఎదుర్కొనేందుకు మన ఆత్మస్థైర్యాన్ని బలోపేతం చేయాలి. మనం ఒకటిగా మాట్లాడుతున్న దేశాన్ని ప్రపంచం చూస్తోంది" అని ప్రధాని అన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో బైసరన్ లోయలో 25 మంది పర్యాటకులు, ఒక కశ్మీరీని ఉగ్రవాదులు కాల్చిచంపారు. ఇది కశ్మీర్ చరిత్రలో జరిగిన అత్యంత భయానకమైన ఉగ్రదాడులలో ఒకటి. ఉగ్రవాదులు, వారి మద్దతుదారులను గుర్తించి, వెంటాడి, శిక్షించడమే లక్ష్యమని మోదీ స్పష్టం చేశారు. "మన మనోభావాలను ఏదీ దెబ్బతీయలేవు' అని మోదీ ఉద్ఘాటించారు. "దేశం మొత్తం బాధిత కుటుంబాల వెంట ఉంది గాయపడినవారిని సంరక్షించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తోంది. కొడుకులను, తోబుట్టువులను, జీవిత భాగస్వాములను కోల్పోయారు. చనిపోయింది బెంగాలీనా, కన్నడనా, మరాఠీనా, ఒడియానా, గుజరాతీనా, బిహారీనా అనేది కాకుండా కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకూ తీవ్ర దుఃఖం, ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ దాడి కేవలం పర్యాటకులపై మాత్రమే కాదుబీ శత్రువులు భారతీయుల ఆత్మపై దాడి చేసినట్లుగా ఉంది" అని గత వారం బీహార్‌లోని ఓ సభలో ప్రధాని చెప్పారు. ఈ దాడికి కారకులైన ప్రతిఒక్కరూ ఊహించలేని శిక్షను ఎదుర్కొంటారని ప్రధాని హెచ్చరించారు. 'ఉగ్రవాద శిబిరాల వారి అవశేషాలను నిర్మూలించడానికి సమయం వచ్చింది. 140 కోట్ల ప్రజల సంకల్పబలంతో ఉగ్రవాద మాస్టర్ల వెన్ను విరుస్తాం' అని పాకిస్థాన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## ప్రధాని రాక వేళ మారుతున్న చంద్రబాబు లెక్కలు

మండలాల పరిధిలో ప్రస్తుత రాజధానిగా నిర్ణయించిన ప్రాంతంలో సమీకరించిన భూముల్లో రైతులకు ఇప్పటి వరకూ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇవ్వలేదు. కొత్తగా మరోసారి పూలింగు అంటే రైతుల్లో ఆందోళన మొదలైంది. ఇన్నర్ రింగురోడ్డుకు ఆనుకుని ఉన్న అన్ని ప్రాంతాలతోపాటు, ఎర్రుపాలెం, నంబూరు రైల్వేలైన్‌కు అవసరమైన భూములను కలిపి సమీకరణ చేయనున్నారు. ఇటీవల మంత్రి నారాయణ రాజధాని చుట్టుపక్కల స్మార్ట్ ఇండ్రస్టీస్ ఏర్పాటుకు భూ సమీకరణ చేస్తామని, ప్రజలు అంగీకరించకపోతే సేకరణకు వెళతామనీ ప్రకటించారు. ఆయన అన్నదే తడవుగా పూలింగు పరిధిలోకి వచ్చే గ్రామాల్లో కూటమి పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సమావేశాలు ఏర్పాటు చేశారు. అభ్యంతరాలున్నా రైతులందరూ అంగీకరించినట్లు ప్రకటించారు. కొత్తగా పూలింగు చేపట్టబోయే గ్రామాల్లో తుళ్లూరు మండల పరిధిలోని హరిశ్చంద్రాపురం, వడ్డమాను రెవెన్యూ గ్రామాలను పూర్తిగా చేర్చారు.

### - 11 గ్రామాల పరిధిలో

హరిశ్చంద్రాపురంలో 2,429 ఎకరాలు, వడ్డమానులో 1,937 ఎకరాలను సమీకరించనున్నారు. పెద రిమిలో 6,513 ఎకరాలు తీసుకోనున్నారు. అమరావతి మండల పరిధిలోని వైకుంఠపురంలో 3,360 ఎకరాలు, ఎండ్రాయిలో 2,167, కర్లపూడిలో 2,947, మోతడకలో 2,345, నిడుముక్కలలో 2,013 ఎకరాలు సమీకరణ కింద తీసుకోనున్నారు. తాడికొండ మండల పరిధిలో తాడికొండలో 12,797 ఎకరాలు సమీకరణ పద్ధతిలో తీసుకోనున్నారు. కంతేరులో 3,671, మంగళగిరి మండలం కాజలో 4,492 ఎకరాలు మొత్తం 44,676 ఎకరాలు సమీకరణ కింద తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే కార్యాచరణ ప్రారంభించేందుకు వీలుగా సిఆర్‌డిఏ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను రైతులతో సమావేశాలు నిర్వహించి ముందుగా వారిని సిద్ధం చేయాలని సూచించింది. ఈసారి పూలింగులో కొత్త జాతీయ రహదారి వరకూ చేపట్టనున్నారు.

## కేసీఆర్ కడుపంతా విషమే

మరేమీ లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి పొంగులేటి హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు.కేసీఆర్ ప్రసంగంలో మంచి సలహాలు, సూచనలు ఉంటాయని ఆశించామని, కానీ కడుపంతా విషం నింపుకొని మాట్లాడటం బాధ కలిగించిందని పొంగులేటి అన్నారు. "తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తారా? రెండుసార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. గత సీఎం పాలన వల్లే ధనిక రాష్ట్రం అప్పుల పాలైంది. అయినా మేము ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం" అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరిగిన ఐదారు అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ కేవలం రెండుసార్లే హాజరయ్యారని, అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా వెళ్లలేదని విమర్శించారు. "కేసీఆర్ దొరలా పరిపాలిస్తే, మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలనను తట్టుకోలేకే కేసీఆర్ విషం కక్కుతున్నారు" అని పొంగులేటి మండిపడ్డారు. గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్, తానే 150 ఎకరాల్లో వరి పండించారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టిందని, సర్పంచులకు తమ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని కేసీఆర్ అనడం హాస్యాస్పదమని, తమ ప్రభుత్వం వచ్చాక ఇంకా సర్పంచ్ ఎన్నికలే జరగలేదని, వారు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ సభకు ఆటంకాలు సృష్టించామన్న ఆరోపణలను ఖండించారు. తాము అడ్డుకుంటే సభ జరిగేదా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆస్తులు అమ్ముతున్నామన్న ఆరోపణల్లో నిజం లేదని, ధరణి పోర్టల్ లో జరిగిన కుంభకోణాల గురించి, ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం గురించి కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విఫలమైందని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చినా దాని గురించి ప్రస్తావించకపోవడం విడ్డూరమన్నారు. ఏ అంశంపైనైనా అసెంబ్లీలో చర్చకు సిద్ధమని, కేసీఆర్ తేదీ చెప్పాలని సవాల్ విసిరారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ నేతకు ఇవ్వాలని, దళితుడికి కనీసం ప్రతిపక్ష నేత హోదా అయినా ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ పగటి కలలు కంటున్నారని, మళ్లీ సీఎం అవుతాననే భ్రమలో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని పొంగులేటి అన్నారు.ప్రజలు ఓడించినా కేసీఆర్‌లో గర్వం ఇంకా తగ్గలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. పార్టీ వేదికపై కేసీఆర్ తప్ప మరెవరూ మాట్లాడకపోవడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. భారాస నేతలు నిజాయితీపరులైతే పార్టీ ఖాతాలో వేల కోట్లు ఎలా ఉన్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ అవకాశవాదిలా మాట్లాడారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని గతంలో అన్న కేసీఆర్, ఇప్పుడు ఆమెను విలన్‌గా చిత్రీకరించడం అవకాశవాదమని అన్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే కేసీఆర్ మాట్లాడుతున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. అధికారం పోయాక కుటుంబంలో వస్తున్న చీలికలపైనే కేసీఆర్ బాధపడుతున్నారు తప్ప ప్రజల గురించి కాదని అన్నారు. తమ ప్రభుత్వం 15 నెలల్లో 59 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే అవమానిస్తున్నారని, గతంలో పోలీసు వ్యవస్థను కేసీఆర్ అంత దారుణంగా ఎవరూ వాడుకోలేదని ఆరోపించారు.

## ఇక మీరు ఫార్మ్ హౌస్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకోండి

వ్యాఖ్యలపై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలపై కేసీఆర్ చేసిన విమర్శలను రాజా సింగ్ తప్పుబట్టారు. కేసీఆర్ చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని ఆయన కొట్టిపారేశారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీని దేవుడంటూ ఆకాశానికెత్తిన కేసీఆర్, ఇప్పుడు నిధుల విషయంలో విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని రాజా సింగ్ అన్నారు. "అప్పుడు మోదీ దేవుడు, మరి నిధులు ఎందుకు అడగలేదు? భయపడ్డారా?" అంటూ ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీలో తాను నిధుల గురించి ప్రశ్నించినప్పుడు కూడా కేసీఆర్ తప్పుడు సమాధానాలు ఇచ్చారని రాజా సింగ్ గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పది లక్షల కోట్ల రూపాయల నిధులు అందించిందని రాజా సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అందించిన చేయూతే కారణమని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, 'అప్పుల తెలంగాణ'గా, 'మత్తు తెలంగాణ'గా మార్చారని తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్రంలో యువత పెద్ద ఎత్తున మద్యానికి బానిసలు కావడానికి కేసీఆర్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆయన దుయ్యబట్టారు.

ప్రజలు కూడా కేసీఆర్ పాలనను చూశారని, డబుల్ ఇంజన్ సర్కార్ (కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం) వస్తేనే తెలంగాణ నిజమైన అభివృద్ధి సాధిస్తుందని విశ్వసిస్తున్నారని రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. అయితే, గత ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాకపోవడానికి తమ పార్టీలోని కొందరు నేతల వైఖరే కారణమని పరోక్షంగా వ్యాఖ్యానించారు. త్వరలోనే పార్టీకి కొత్త అధ్యక్షుడు వస్తారని, ఆయన నాయకత్వంలో ప్రజల్లోకి బలంగా వెళతామని ధీమా వ్యక్తం చేశారు. ఇకపై బీఆర్ఎస్ అధికారంలోకి రావడం అనేది కేసీఆర్ మరిచిపోవాలని రాజా సింగ్ అన్నారు. "మీ ప్రభుత్వం మళ్లీ వస్తుందనే భ్రమ వీడండి. మీరు ఫార్మ్ హౌస్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకోండి" అంటూ కేసీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు.

## వారికి జైలుశిక్ష, జరిమానా

ఇటీవల 5 కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో ప్రధానంగా భారత్‌లో ఉంటున్న పాక్ దేశస్థులు ఈనెల 27వ తేదీ లోపు స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. సార్క్ వీసాలపై భారత్‌కు వచ్చిన వారికి ఈ గడువు విధించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ గడువు ముగియడంతో తదుపరి ఉత్తర్వులు జారీ చేసింది. గడువు ముగిసిన తర్వాత కూడా భారత్‌లోనే ఉన్న పాక్ వాసులకు గట్టి షాక్ ఇచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎవరైనా పాక్ వీసాలతో ఇంకా భారత్‌లో ఉంటే వారికి ఫైన్, జైలు శిక్ష విధించాలని నిర్ణయించింది. ఇక అనారోగ్య కారణాలతో మెడికల్ వీసా కలిగి ఉన్నవారికి మాత్రం మరో రెండు రోజుల సమయం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా గడువు దాటినా ఇక్కడే ఉంటే వారిపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్రం సిద్ధమైంది. దీనికోసం ఇటీవల తీసుకొచ్చిన చట్టం ప్రకారం వారిని అరెస్ట్ చేసే అవకాశం కల్పించారు. అనంతరం విచారణ చేపట్టి గరిష్ఠంగా మూడేళ్ల పాటు జైలు శిక్ష, లేదా రూ.3 లక్షల జరిమానా లేదా రెండూ విధించే అవకాశాలు ఉన్నాయి. వ్యాపార, పర్యాటక, విద్యార్థి సహా 12 విభాగాల్లో వీసాలు పొంది భారత్‌కు వచ్చి ఉన్నవారు ఆదివారం నాటికి పాకిస్తాన్ తిరిగి వెళ్లిపోవాలని కేంద్రం ఇటీవలె స్పష్టం చేసింది.ఏప్రిల్ 4వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ఇమిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్- 2025 ప్రకారం గడువు ముగిసిన తర్వాత కూడా భారత్‌లోనే ఉండటం వీసా నిబంధనలు ఉల్లంఘించడం నిషేధిత ప్రాంతాలను సందర్శించడం వంటి సందర్భాల్లో మూడేళ్ల జైలు శిక్ష, రూ.3 లక్షల వరకు జరిమానా విధించే అధికారం ఉంటుంది. కేంద్రం ఇచ్చిన ఆదేశాలతో ఇప్పటికే చాలా మంది పాక్ దేశస్థులు తమ దేశానికి వెళ్లిపోయారు. కానీ కొందరు ఇంకా భారత్‌లోనే ఉన్నారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా కేంద్రం ఈ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉన్న పాక్ దేశస్థులను గుర్తించి వెంటనే వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని ఇటీవలే కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడి చెప్పారు. దీంతో ఆయా రాష్ట్రాలు తమ రాష్ట్రంలో ఉన్న పాక్ పౌరులను గుర్తించి తమ దేశానికి వెళ్లిపోవాలని సూచించాయి. ఈ క్రమంలోనే అనేక మంది పాక్ వాసులు అట్టారీ–వాఘా సరిహద్దు గుండా వారి దేశానికి వెళ్లిపోయారు. గత 3 రోజుల్లో అట్టారీ–వాఘా సరిహద్దు ద్వారా 509 మంది దేశం దాటినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరోవైపు పాకిస్తాన్‌లో ఉన్న 745 మంది భారతీయులు తిరిగి స్వదేశానికి చేరుకున్నారు.

## అటారీ-వాఘా బోర్డర్ వద్ద భావోద్వేగ దృశ్యాలు

ప్రయత్నించగా, సరిహద్దు అధికారులు వారిని నిలిపివేశారు. భారత పాస్‌పోర్ట్ కలిగి ఉండటమే ఇందుకు కారణంగా మారింది. దీంతో పాకిస్థాన్ పౌరసత్వం కలిగిన పిల్లలు, కట్టుకున్న భర్తలు తల్లులను ఇక్కడే వదిలి భారంగా పాక్‌కు పయనమయ్యారు. పంజాబ్‌లోని అటారీ–వాఘా సరిహద్దు వద్ద ఈ హృదయ విదారక దృశ్యాలు చోటుచేసుకున్నాయి.

### - రెండు కుటుంబాల వ్యధ

వివరాల్లోకి వెళితే, పాకిస్థాన్‌కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్‌ను భారతీయ మహిళ నబీలా చాలా ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. ఢిల్లీలో ఉన్న తన తల్లిని చూసేందుకు నబీలా, తన భర్త, పిల్లలతో కలిసి భారత్‌కు వచ్చారు. అయితే, పహల్గామ్ దాడి తర్వాత పరిస్థితులు మారాయి. పాకిస్థాన్ పౌరులు తిరిగి తమ దేశానికి వెళ్లాలని ప్రభుత్వం ఆదేశించడంతో సమస్య మొదలైంది. నబీలా వద్ద భారత పాస్‌పోర్ట్ ఉండటంతో, ఆమెను పాకిస్థాన్ వెళ్లేందుకు అధికారులు అనుమతించలేదు. ఫలితంగా, పాక్ పౌరసత్వం ఉన్న ఆమె పిల్లలు 11 ఏళ్ల జైనాబ్, 8 ఏళ్ల జెనీష్‌లను తండ్రి మహ్మద్ ఇర్ఫాన్ వెంట పాకిస్థాన్‌కు తీసుకెళ్లాల్సి వచ్చింది. తల్లిని విడిచి వెళ్లలేక ఆ చిన్నారులు కన్నీరుమున్నీరయ్యారు.ఇలాంటిదే మరో ఘటనలో, 18 ఏళ్లుగా కరాచీలో నివసిస్తున్న మహ్మద్ ఇమ్రాన్, షర్మీన్ దంపతులు తమ కుమార్తెలతో భారత్‌కు వచ్చారు. షర్మీన్‌కు భారత పాస్‌పోర్ట్ ఉండటంతో ఆమెను కూడా అధికారులు పాక్‌కు వెళ్లేందుకు నిరాకరించారు. భర్త ఇమ్రాన్, పాక్ పౌరసత్వం ఉన్న కుమార్తెలను తీసుకుని వెనుదిరిగాడు. తల్లి లేకుండా వెళ్లాల్సి రావడంతో పిల్లలు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.

### - ప్రభుత్వానికి కుటుంబాల విజ్ఞప్తి

ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. "భారత పాస్‌పోర్ట్ ఉన్నవారిని పాకిస్థాన్ వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. నా భర్త, పిల్లలు పాకిస్థాన్ పౌరులు. వారిని పంపించి, నన్ను ఇక్కడ ఆపేస్తే నేనెలా బతకాలి?" అని ఓ భారతీయ మహిళ కన్నీటితో ప్రశ్నించారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా అమాయక కుటుంబాలను విడదీయడం సరికాదని వారు వాపోయారు. "ఉగ్రవాదులను కఠినంగా శిక్షించండి, అంతేకానీ వీసాలు ఉండి, చట్టబద్ధంగా వివాహాలు చేసుకున్న మాలాంటి వారిని విడదీయకండి" అని వారు భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అటారీ–వాఘా సరిహద్దు వద్ద ఉన్న మరో వ్యక్తి మాట్లాడుతూ, "చెల్లుబాటు అయ్యే వీసా ఉండి, అక్కడ వివాహం చేసుకున్న వారిని వెళ్లనివ్వాలి" అని కోరారు. ప్రభుత్వ నిబంధనలు అమాయక కుటుంబాల పాలిట శాపంగా మారాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ తదుపరి సీఎస్‌గా కె. రామకృష్ణారావు నియామకం

దాంతో గత కొన్ని రోజుల నుంచి కసరత్తు చేసిన తెలంగాణ ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్, ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న రామకృష్ణారావుకు కీలక బాధ్యతలు అప్పగించింది. రామకృష్ణారావు సహా ఆరుగురు సీనియర్ అధికారుల పేర్లను సీనియారిటీ జాబితా ప్రకారం తెలంగాణ ప్రభుత్వం పరిశీలించింది. చివరగా 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన కె. రామకృష్ణారావును తదుపరి సీఎస్‌గా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పనిలో ఆయన సమర్థత, అనుభవం లాంటి విషయాలను దృష్టిలో ఉంచుకుని 2014 నుంచి ఆర్థికశాఖ బాధ్యతలను నిర్వర్తిస్తున్న రామకృష్ణారావుకు సీఎస్ గా బాధ్యతలు అప్పగించారు. కీలకమైన ఆర్థికశాఖ బాధ్యతలు చేపట్టిన ఆయనకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో అపారమైన అనుభవం ఉంది. శాంతికుమారి పదవీ విరమణ చేయనున్న క్రమంలో తెలంగాణ సీఎస్‌గా రామకృష్ణారావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సోమేష్ కుమార్ తరువాత శాంతికుమారి సీఎస్ అయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక సైతం శాంతికుమారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు కొనసాగించారు.

### - రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు

- ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్
- పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్యకార్యదర్శిగా సంజయ్ కుమార్
- పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి(హెచ్ఎండీఏ వెలుపల)- టీకే శ్రీదేవి
- పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి( హెచ్ఎండీఏ పరిధి)- ఇలంబర్తి
- రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవోగా నిఖిల
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ సంగీత సత్యనారాయణ
- గుడ్ గవర్నెన్స్ వైఎస్ ఛైర్మన్‌గా శశాంక్ గోయల్
- ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా స్మితాసభర్వాల్
- కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా దానకిశోర్
- జెన్‌కో సీఎండీగా ఎస్.హరీశ్
- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్
- ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కె. శశాంక
- దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవోగా ఎస్. వెంకటరావు

## 'ఉగ్రవాదులు మతం అడగలేదు'.. పహల్గామ్ ఉగ్రదాడిపై కర్ణాటక మంత్రి వ్యాఖ్యలు

బెంగళూరు: పహల్గామ్ ఉగ్రవాదులు మతం గురించి అడగలేదని కర్ణాటక మంత్రి తెలిపారు. 'కాల్పులు జరిపే వ్యక్తి ఆగి కులం, మతం గురించి అడుగుతాడా. కాల్పులు జరిపి వెళ్లిపోతాడు. ప్రాక్టికల్‌గా ఆలోచించాలి' అని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. కర్ణాటక ఎక్సైజ్ శాఖ మంత్రి ఆర్బీ తిమ్మాపూర్, పహల్గామ్ ఉగ్రదాడి గురించి మీడియాతో మాట్లాడారు. హంతకులు కాల్పులకు ముందు మతాన్ని అడిగి ఉంటారని తాను భావించడం లేదని చెప్పారు. 'కాల్పులు జరిపే వ్యక్తి కులం, మతం అడుగుతాడా? కాల్చివేసి వెళ్లిపోతాడు. ప్రాక్టికల్‌గా ఆలోచించు. అక్కడ నిలబడి అడిగి కాల్చడు' అని అన్నారు. కాగా, హేయమైన ఉగ్రదాడిపై దేశం కలత చెందిందని మంత్రి ఆర్బీ తిమ్మాపూర్ తెలిపారు. అయితే దీనిని మతపరమైన సమస్యగా చిత్రీకరించడానికి 'కుట్ర' పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. 'ఉగ్రదాడి చేస్తున్నప్పుడు వారు మతం గురించి అడగలేదని నేను భావిస్తున్నా. ఒకవేళ వారు అలా చేస్తే, మతం ఆధారంగా సమస్యను రాజకీయం చేయడానికి ఇలాంటి ప్రకటనను ఉపయోగించుకునే ఈ పిచ్చి ఉండకూడదు' అని అన్నారు. మరోవైపు మంత్రి ఆర్బీ తిమ్మాపూర్ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో బీజేపీ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ ఘాటుగా స్పందించారు. 'కర్ణాటక కాంగ్రెస్ మంత్రి తిమ్మాపూర్‌వి అనాగరికమైన, దుర్మార్గపు వ్యాఖ్యలు. దుఃఖిస్తున్న కుటుంబాల సమగ్రతను అవమానించాయి.

## కీలక నిర్ణయం తీసుకున్న టీటీడీ

తిరుమల (ప్రశ్న న్యూస్) తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వేసవి సెలవులు కావటంతో తిరుమల కొండకు భక్తుల తాకిడి ఎక్కువైంది. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ చర్యలు తీసుకుంటోంది. శ్రీవారి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతోంది. వేసవి సెలవుల రద్దీ నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవారి దర్శనానికి స్వయంగా వచ్చే ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనాలను పరిమితం చేసింది. మే ఒకటో తేదీ నుంచి జులై 15 వరకూ ఈ నిర్ణయం అమలు చేయనున్నారు. ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేయాలని టీటీడీ నిర్ణయించింది. అలాగే మే ఒకటో తేదీ నుంచి తిరుమలకు స్వయంగా వచ్చే ప్రోటోకాల్ వీఐపీలకు ఉదయం 6 గంటల నుంచి వీఐపీ బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. మరోవైపు తిరుమల శ్రీవారి భారీ విరాళం అందింది. ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.50 కోట్లు విరాళంగా అందింది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1.50 కోట్లు విరాళంగా అందించింది. ఆదివారం తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరికి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు విరాళం తాలూకు చెక్కును అందించారు. మరోవైపు చెన్నైకు చెందిన కంపెనీ కూడా ఆదివారం టీటీడీకి భారీ విరాళం అందించింది. చెన్నైకు చెందిన పాన్ ప్యూర్ కెమికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఆదివారం ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించింది. టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరికి విరాళం తాలుకు చెక్కును కంపెనీ ఎండీ అందజేశారు. మరోవైపు ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో సీతా జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. మే ఆరో తేదీన సీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సీతా జయంతి సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. అనంతరం పరివార దేవతలకు తిరుమంజనం కార్యక్రమం నిర్వహిస్తారు. ఆ తర్వాత మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం ఆలయంలోని రంగ మండపంలోకి శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను వేంచేస్తారు. ప్రత్యేకంగా సీతమ్మకు "వాసంతిక పూజ" మల్లె పూలతో సహస్రనామార్చన నిర్వహిస్తారు.

## తెలంగాణకు విలన్ నెంబర్ 1 కాంగ్రెస్ పార్టీ

బీఆర్ఎస్. చంద్రబాబు సీఎంగా ఉండి హైదరాబాద్ శాసనసభలో తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు. తెలంగాణ అనే పదం లేకుండా చేయాలని చూశారు. తెలంగాణకు విలన్ నెంబర్ 1 కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంలో ఉంటే బలవంతంగా ఆంధ్రా ప్రాంతంలో కలిపింది జవహర్ లాల్ నెహ్రూ, కాంగ్రెస్ ప్రభుత్వం. 1969లో కాంగ్రెస్ ప్రభుత్వం 400 మందిని పిట్టల్ని కాల్చి చంపారు. టీఆర్ఎస్ సత్తా చూసి కాంగ్రెస్ మనతో పొత్తుపెట్టుకుని మోసం చేసింది. వారి మోసాలను తట్టుకోలేక 36 రాజకీయ పార్టీలను ప్రొఫెసర్ జయశంకర్ సార్, నేను కలిసి ఒప్పించాం. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచాం. చివరికి ఆమరణ దీక్ష చేశా. కాంగ్రెస్ ను ప్రతిపక్ష పార్టీలు ఒత్తిడి చేస్తే మొదట రాష్ట్ర ఏర్పాటు ప్రకటించారు. మళ్లీ ఆ ప్రకటనను కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. చివరికి మన వంటా వార్పు, సకల జనుల సమ్మె, మానవహారం లాంటి పోరాటాలతో కదిలిస్తే ఇష్టం లేకున్నా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది.రాష్ట్ర ఏర్పాటుతో ప్రజలు ఆశీర్వదిస్తే అధికారంలోకి వచ్చాం. తలసరి ఆదాయం 90 వేల నుంచి 3.5 లక్షలకు పెంచాం. పెండింగ్ ప్రాజెక్టులు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, లాంటివి పూర్తి చేసి పాలమూరు జిల్లాలోనే 10 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. వరంగల్ దేవాదుల పూర్తి చేశాం, మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాం. మిషన్ కాకతీయతో చెరువుల నిండా నీళ్లతో పంజాబ్ ను తలదన్నేలా పంటలు పండించాం. నేను స్వయంగా రైతును. అందుకు్న రైతు కష్టాలు నాకు తెలుసు. ఈ దేశంలో షేర్షా సూరి రాజు ఉండేవాడు. ఆయన కాలంలో రెవెన్యూ సంస్కరణలు తెచ్చాడు. అప్పటినుంచి ఎన్నో ప్రభుత్వాలు రైతుల నుంచి ఎన్నో పన్నులు వసూలు చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతు బంధు పథకం తెచ్చి అమలు చేశాం. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చాం. ఆంధ్రా వలసవాద ముఖ్యమంత్రులు ఏమన్నారు.. తెలంగాణ వస్తే కారుచీకట్లు, అంధకారం అన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడ్డాక ట్రాన్స్ ఫార్మర్ కాలకుండా చూశాం. రైతులు చనిపోతే వాళ్లను ఏ సర్కార్ పట్టించుకోలేదు. బీఆర్ఎస్ హయాంలో వారం, పది రోజుల్లోనే రైతు భీమా డబ్బులు వారి కుటుంబానికి అందించాం.

## కాంగ్రెస్ హామీల అమలుపై కేసీఆర్ ప్రశ్నల వర్షం

కేవలం 3 ఉన్న మెడికల్ కాలేజీలను 33కి తీసుకెళ్లిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే.

### ఒక్క సంతకంతో తీసేస్తాం అన్నారు..

మత కల్లోలం, కర్ఫ్యూలు లేవు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి. ఇవీ నా డైలాగులు కాదు. పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం పలు సందర్భాలలో, రిజర్వ్ బ్యాంక్, కాగ్ వెల్లడించిన వివరాలు ఇవీ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయిపోయింది. ఏ మాయరోగం వచ్చిందని హామీలు నెరవేర్చలేదు. ఢిల్లీ నుంచి డూప్లికేట్ గాంధీలు కూడా తెలంగాణకు దిగారు. అబద్ధపు హామీలు ఇచ్చారు. కేసీఆర్ 10 వేలు ఇస్తే మేం 15 వేలు ఇస్తామన్నారు. కేసీఆర్ పెన్షన్లు రూ.2 వేలు ఇస్తుండు. మేం రూ.4 వేలు ఇస్తాం. కేసీఆర్ ఇంట్లో ఒక్కరికే పింఛన్ ఇస్తున్నారు. మేం ఇద్దరికి ఇస్తాం. దివ్యాంగుల పింఛన్ రూ.4 వేలను రూ.6 వేలు చేస్తమన్నారు. విద్యార్థినులకు స్కూటీలు కొనిస్తమన్న హామీ ఏమైంది. విద్యార్థులకు రూ.5 లక్షల బ్యాంకు కార్డు అన్నారు. ఉరకండి బ్యాంకులకు పోయి రూ.2 లక్షల రుణాలు తీసుకోండి. డిసెంబర్ 9న ఒక్క సంతకంతో తీసేస్తాం అన్నారు.

### ఫ్రీ బస్సు వద్దని మహిళలే అంటున్నరు

కొనుగోలు కేంద్రాలు పెట్టి మరీ రైతుల నుంచి ధాన్యం కొన్నాం. మక్కలు, వడ్లు దేనికైనా రూ.500 బోనస్ అన్నారు. ఇలాంటివి 420 హామీలు ఇచ్చారు. కేసీఆర్ లక్ష ఇస్తున్నారు. మేం వస్తే లక్షతో పాటు తులం బంగారం అన్నారు. ఒక్కరికైనా ఇచ్చారా.. సిగ్గులేకుండా ఊర్లలో ఇంటింటికి తిరిగి బాండు పేపర్లు రాసిచ్చారు. 120 ఏండ్ల అనుభవమని డైలాగులు కొట్టారు. రుణమాఫీ చేయలేదు. కిందపడి నాకు దెబ్బలు తగిలితే.. ఆ సమయంలోనూ జనాలను మోసం చేసింది కాంగ్రెస్. ఉచిత బస్సు మాకెందుకని మహిళలు అంటున్నారు. బస్సుల సీట్ల కోసం జుట్లు పట్టుకుని కొట్లాడుతుండ్రు. మాకు అపారమైన అనుభవం ఉందన్నారు. మేం పెద్ద సిపాయిలం అన్నారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. మమ్మల్ని ఎవరు నమ్ముతలేరు. మాకు అప్పు పుడుత లేదంటున్నారు కాంగ్రెస్ నేతలు.

### పదేళ్ల అభివృద్ధిని ఏడాదిలో నాశనం చేసిన కాంగ్రెస్

ఓట్లు అయిపోయినక ఎవ్వడూ పనిచేయడు. టీవీల్లో చూస్తున్న వాళ్లకు కూడా చెబుతున్నాం. కాంగ్రెస్ నేతల అవివేకం, చేతకానితనంతో తెలంగాణను పూర్తిగా నాశనం చేశారు. సంవత్సరానికి రూ.10 నుంచి రూ.15 వేల కోట్లు ఆదాయం పెంచితే చేతకాక కాంగ్రెస్ నాశనం చేసింది. నా కండ్ల ముందు ఇలా జరగడం నాకు ఆవేదన కలిగిస్తోంది. బీఆర్ఎస్ హయాంలో భూముల ధరలు ఎలా పెరిగాయి. ఆనాడు కొనేటోళ్లు ఎక్కువ అమ్మేటోళ్లు అంతంత మాత్రం. అప్పట్లో డంబర్ రోడ్డు పక్కన భూమి ఉంటే ఎకరానికి కోటి రూపాయలు పలికేది. కేసీఆర్ ఏడాది పాలన లేకపోతే ధరలు అమాంతం పడిపోతాయా. రెప్పపాటు కరెంట్ పోకుండా మేం ఇచ్చాం. కాంగ్రెస్ వాళ్లకు కరెంట్ ఇవ్వడానికి ఎందుకు చేతనైత లేదు. రాష్ట్రంలో మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నాయి. కరెంట్ ఎందుకు పోతోంది. మిషన్ భగీరథతో ప్రతి ఇంట్లో నల్లా నీళ్లు లేకపోతే మిమ్మల్ని ఓట్లు అడగం అని సవాల్ చేశా. కనీసం మంచి నీళ్లు ఇవ్వడానికి కూడా కాంగ్రెస్ నేతలకు చేతనైత లేదు. 15 రోజులు అయినా ధాన్యం కొంటలేరు. మళ్లీ దళారులు ఎంట్రీ ఇచ్చి 2014కు ముందున్న రోజులు వస్తున్నాయి. దీనికి కారణం చేతకాని, అసమర్థ కాంగ్రెస్ పాలన.

### పెన్షన్ రూ.4 వేలు వస్తుందా..

మత కల్లోలం, కర్ఫ్యూలు లేవు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి. ఇవీ నా డైలాగులు కాదు. పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం పలు సందర్భాలలో, రిజర్వ్ బ్యాంక్, కాగ్ వెల్లడించిన వివరాలు ఇవీ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయిపోయింది. ఏ మాయరోగం వచ్చిందని హామీలు నెరవేర్చలేదు. ఢిల్లీ నుంచి డూప్లికేట్ గాంధీలు కూడా తెలంగాణకు దిగారు. అబద్ధపు హామీలు ఇచ్చారు. కేసీఆర్ 10 వేలు ఇస్తే మేం 15 వేలు ఇస్తామన్నారు. కేసీఆర్ పెన్షన్లు రూ.2 వేలు ఇస్తుండు. మేం రూ.4 వేలు ఇస్తాం. కేసీఆర్ ఇంట్లో ఒక్కరికే పింఛన్ ఇస్తున్నారు. మేం ఇద్దరికి ఇస్తాం. దివ్యాంగుల పింఛన్ రూ.4 వేలను రూ.6 వేలు చేస్తమన్నారు. విద్యార్థినులకు స్కూటీలు కొనిస్తమన్న హామీ ఏమైంది. విద్యార్థులకు రూ.5 లక్షల బ్యాంకు కార్డు అన్నారు. ఉరకండి బ్యాంకులకు పోయి రూ.2 లక్షల రుణాలు తీసుకోండి. డిసెంబర్ 9న ఒక్క సంతకంతో తీసేస్తాం అన్నారని' కేసీఆర్ ఎద్దేవా చేశారు. 'కొనుగోలు కేంద్రాలు పెట్టి మరీ రైతుల నుంచి ధాన్యం కొన్నాం. మక్కలు, వడ్లు దేనికైనా రూ.500 బోనస్ అన్నారు. ఇలాంటివి 420 హామీలు ఇచ్చారు. కేసీఆర్ లక్ష ఇస్తున్నారు. మేం వస్తే లక్షతో పాటు తులం బంగారం అన్నారు. ఒక్కరికైనా ఇచ్చారా సిగ్గులేకుండా ఊర్లలో ఇంటింటికి తిరిగి బాండు పేపర్లు రాసిచ్చారు. 120 ఏండ్ల అనుభవమని డైలాగులు కొట్టారు. రుణమాఫీ చేయలేదు. కిందపడి నాకు దెబ్బలు తగిలితే.. ఆ సమయంలోనూ జనాలను మోసం చేసింది కాంగ్రెస్. ఉచిత బస్సు మాకెందుకని మహిళలు అంటున్నారు. బస్సుల సీట్ల కోసం జుట్లు పట్టుకుని కొట్లాడుతుండ్రు అన్నారు కేసీఆర్.

# రోజ్ వాటర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే..

## ప్రతి రోజూ వాడేస్తారు..!

రోజ్ వాటర్‌లో ఎన్నో ఔషధ గుణాలు నిండివున్నాయి.. అందుకే దీనిని ఎక్కువగా చర్మ సంరక్షణకు ఉపయోగిస్తారు. కానీ, మీకు తెలుసా.. ఈ రోజ్ వాటర్ తాగితే కూడా అనేక అనారోగ్య సమస్యలు తగ్గిపోతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవి ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి. రోజు మనం రోజ్ వాటర్ తాగితే, శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో వివరంగా తెలుసుకుందాం.. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా

చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా బలహీనపడుతుంది. మీరు కూడా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రోజ్ వాటర్ లో శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్ లక్షణాలు కంటి

వ్యాధులను





ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్ లక్షణాలు కంటి వ్యాధులను నయం చేస్తుంది. గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి.

ఈ యాంటీఆక్సిడెంట్లు సంభావ్య లిపిడ్ పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు





బలహీనపడుతుంది. మీరు కూడా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం

నయం చేస్తుంది. రోజ్ వాటర్ లో శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని

రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో

సంభావ్య లిపిడ్ పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

## బాదం పప్పుతో ప్రేమను వ్యక్తపరచండి..! ఆరోగ్యాన్ని కాపాడండి..!



ఆరోగ్యానికి బాదం పప్పు కాలిఫోర్నియా బాదం పప్పు పెట్టెతో ఈ రుచికరమైన నట్స్ అవసర మైన పోషకాలతో నిండి ఉన్నాయి. ఇవి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి ఆరోగ్యకరమైన మార్గంగా ఉంటాయి.

### పోషకాలతో నిండిన బాదం

15 ముఖ్యమైన పోషకాలతో నిండి ఉండే కాలిఫోర్నియా బాదంలో సమృద్ధిగా విటమిన్ %జు%, మెగ్నీషియం, డైటరీ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ సహజ వనరులు ఉంటాయి. నట్స్ రాజుగా పిలువబడే బాదం గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు నిర్వహణకు కూడా సహాయపడుతుంది. అంతే కాక రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బాదం ఆరోగ్యకరమైన జీవన విధానంలో సరళమైన, శక్తివంతమైన సాధనంగా నిలుస్తుంది.

### బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్

బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ తన దినచర్యలో బాదం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ తెలిపారు. నాకు ప్రేమను చూపించడం అంటే నా ప్రియమైన వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం. నా కుటుంబం నేను కాలిఫోర్నియా బాదం వంటి సహజమైన ఆహారాలతో సమృద్ధిగా సమతుల్య ఆహారం తీసుకుంటాము. ఈ పోషక దట్టమైన నట్స్ చిన్నప్పటి నుండి నా ఆహారంలో ఒక భాగం. నా కుమార్తె కూడా వాటి నుండి ప్రయోజనం పొందేలా చూసుకుంటాను.

### మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్

మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్ రితికా సమాద్దార్ వాటి పోషక విలువను నొక్కి చెప్పారు. నేను ఎల్లప్పుడూ బాదం వంటి సహజమైన ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చాలని భావిస్తాను. అవి డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్ వంటివి జీవితంలో వ్యాధులను నిర్వహించడానికి సహాయపడతాయి. కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాల రక్తంలో చక్కెర ప్రభావాన్ని బాదం తగ్గిస్తుందని, అదేవిధంగా ఇన్సులిన్ స్థాయిలను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి.

### ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా

ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా కూడా బాదంను రోజువారీ చిరుతిండిగా సమర్థిస్తున్నారు. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు నిండి ఉన్నాయి. ఇవి శక్తి స్థాయిలను పెంచి కండరాల నిర్వహణకు అవసరమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. ఇవి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఖచ్చితమైన చిరుతిండిగా తీసుకుంటే మంచిది.

### న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్

న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి వాటి బహుముఖ ప్రజ్ఞను హైలైట్ చేస్తుంది. బాదం ఆరోగ్యానికి గొప్ప బహుమతి. ఇవి గుండె ఆరోగ్యాన్ని, బరువు నిర్వహణను, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆహారం మన మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది కాబట్టి.. నేను ఎల్లప్పుడూ బాదంను సమతుల్య భోజన ప్రణాళికలో చేర్చాలని సిఫార్సు చేస్తాను.

### నటి శ్రియా శరణ్

నటి శ్రియా శరణ్ బాదం పట్ల తన ప్రేమను పంచుకుంది. బాదం మంచి ఆరోగ్యానికి చిహ్నం. ఇది నాకు చిరుతిండి. నేను ఎల్లప్పుడూ నాతో ఒక పెట్టెను తీసుకెళ్తాను. శక్తివంతంగా ఉండటానికి, నా బరువును నిర్వహించడానికి బాదంని తింటాను.

### చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్

చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్ వాటి చర్మ సంరక్షణ ప్రయోజనాలను ఎత్తి చూపారు. బాదంలో విటమిన్ %జు%, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. ఇవి వృద్ధాప్య నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. బాదంను రోజూ తీసుకోవటం వల్ల చర్మ ఆకృతి మెరుగుపరుతుంది. అదేవిధంగా %ఖు౦% నష్టం నుండి రక్షిస్తుంది.

### నటి వాణి భోజన్

దక్షిణ భారత నటి వాణి భోజన్ వేడుకలలో బాదంను ఖచ్చితంగా చేర్చుతానని చెప్పారు. నేను ఆరోగ్యకరమైన ట్రీట్‌లను తయారు చేయడం ద్వారా వాలెంటైన్స్ డేను ప్రత్యేకంగా చేయాలని నమ్ముతున్నాను. బాదం రుచికరమైనది, కరకరలాడేది, దాదాపు దేనితోనైనా బాగా కలిసిపోతుంది. నాకు ఇష్టమైన డెజర్ట్‌లలో ఒకటి చాక్లెట్, బాదం మిల్క్. ఇది రుచికరమైనది, పోషకమైనది కూడా.

ఆయుర్వేద నిపుణుడు మధుమిత కృష్ణన్ వాటి సంపూర్ణ ప్రయోజనాలను వివరిస్తూ ఇలా అన్నారు. ఆయుర్వేదం ఎల్లప్పుడూ మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాదంను వాడాలని చెప్పింది. ఇవి చర్మపు మెరుపును పెంచుతాయి. జీవశక్తిని మెరుగుపరుస్తాయి. ఇవి ఆలోచనాత్మకమైన బహుమతిగా నిలుస్తాయి. న్యూట్రిషనిస్ట్ డాక్టర్ రోహిణి పాటిల్ రోజువారీ ఆహారంలో వాటిని చేర్చడాన్ని సమర్థిస్తున్నట్టు తెలిపారు. నేను ఎల్లప్పుడూ నా క్లయింట్‌లకు బాదం వంటి సహజమైన ఆహారాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచిస్తాను. ICMR-NIN డైటరీ మార్గదర్శకాలు కూడా మంచి ఆరోగ్యం కోసం పోషకమైన రోజువారీ చిరుతిండిగా బాదంను గుర్తించాయి. ఈ వాలెంటైన్స్ డేలో సాధారణ బహుమతులకు మించి.. కాలిఫోర్నియా బాదం యొక్క క్యూరేటెడ్ బాక్స్‌ను ఎంచుకోండి. వాటి సంతృప్తికరమైన కరకరలాడే, సమృద్ధిగా ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు మీ ప్రత్యేకమైన వారికి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి వాటిని అర్థవంతమైన మార్గంగా నిలుపుతాయి.

# పొద్దున్నే ఖాళీ కడుపుతో వీటిని తిన్నారో.. కైలాసానికి టికెట్ కన్ఫార్మ్ అయిపోద్ది!

ఉదయం ఖాళీ కడుపుతో కొన్ని ఆహారాలు తినడం ఆరోగ్యానికి హానికరమని వైద్యులు అంటున్నారు. ఎందుకంటే ఇవి శరీరానికి తీవ్రహాని కలిగిస్తాయి. సాధారణంగా ఉదయం నిద్ర లేవగానే చాలా మందికి టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. ఇది చాలా సాధారణం. కానీ వీటిని ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. టీ, కాఫీలలో టానిన్లు, కెఫిన్ వంటి పదార్థాలు ఉంటాయి. అవి కడుపులో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతాయి. ఇది వాపు, అల్సర్లు, గ్యాస్ట్రిక్ సమస్యలను కలిగిస్తాయి. కొంతమందికి ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల వికారం, తలనొప్పి వంటి సమస్యలు కూడా వస్తాయి. ఇది టీ లేదా కాఫీ తాగే వారికే కాదు, కొంతమంది ఉదయం నిద్రలేవగానే స్వీట్లు వంటి నూనెతో చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటూ ఉంటారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఇలా ఉదయం ఖాళీ కడుపుతో ఎలాంటి ఆహారాలు తినకూడదో? ఆ వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

### పరగడుపున స్వీట్లు తింటే ఏమవుతుంది?

సాధారణంగా చాక్లెట్, తీపి స్నాక్స్ ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో చక్కెర అధికంగా ఉంటుంది. ఈ రకమైన పదార్థాల వినియోగం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలలో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణమవుతుంది. దీనివల్ల ఇన్సులిన్ స్థాయిలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రమాదకరం. అంతేకాకుండా, ఖాళీ కడుపుతో చక్కెర తీసుకోవడం వల్ల కూడా బరువు పెరుగుతారు.

### పెరుగు తినడానికి ఉత్తమ సమయం ఏది?

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఖాళీ కడుపుతో పెరుగు తినకూడదు. పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. దీనివల్ల కడుపులో ఆమ్లాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది కడుపులో మంటను కూడా కలిగిస్తుంది. భోజనం తర్వాత లేదా రాత్రి పడుకునే ముందు పెరుగు తీసుకోవడం మంచిది.సాధారణంగా, ఖాళీ కడుపుతో ట్యాబ్లెట్స్ తీసుకోకూడదు. ఇవి కడుపులోని ఆమ్లంతో కలిసిపోయి కడుపు పొరను దెబ్బతీస్తాయి. దీనివల్ల అల్సర్లు, రక్తస్రావం వంటి సమస్యలు వస్తాయి. డాక్టర్ సూచించినట్లయితే కొన్ని ప్రత్యేక ట్యాబ్లెట్స్ మాత్రమే ఖాళీ కడుపుతో తీసుకోవాలి. కానీ సాధారణంగా ఆహారం తిన్న తర్వాతే ట్యాబ్లెట్స్ తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో అరటిపండ్లు తినకూడదు అరటిపండ్లలో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఉదయం ఖాళీ కడుపుతో అరటిపండ్లు తింటే, రక్తంలో మెగ్నీషియం స్థాయి అకస్మాత్తుగా పెరుగుతుంది. దీని వల్ల గుండె దెబ్బతింటుంది. ఉదయం కాకుండా మధ్యాహ్నం భోజనం తర్వాత లేదా సాయంత్రం వేళ అరటిపండ్లు తినడం మంచిది.

### ఖాళీ కడుపుతో టమోటాలు తినడం మంచిది కాదు

టమోటాలను ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో టానిక్ ఆమ్లం ఉంటుంది. ఇది కడుపులో స్రవించే ఆమ్లంతో కలిసిపోయి నష్టాన్ని కలిగిస్తుంది. కాబట్టి, వంటల్లో వీటిని ఇతర ఆహారాలతో కలిపి తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారం తినొద్దు ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారాలు తినడం వల్ల కడుపులో మంట, అల్సర్లు వస్తాయి. కారంగా ఉండే ఆహారాలలో ఉండే క్యాప్సైసిన్ కడుపు పొరను చికాకుపెడుతుంది. దీనివల్ల కడుపులో నొప్పి, మంట వస్తుంది.

### శీతల పానీయాలు తాగొద్దు

ఖాళీ కడుపుతో కూల్ డ్రింక్స్ తాగడం వల్ల కడుపులో గ్యాస్ సమస్యలు వస్తాయి. సాఫ్ట్ డ్రింక్స్ లో కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కడుపులో గ్యాస్ ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల కడుపులో



ఉబ్బరం, నొప్పి వస్తుంది.

ఈ కారణాలన్నింటి దృష్ట్యా ఉదయం వేళ ఆరోగ్యకరమైన ఆహారం తినడం చాలా ముఖ్యం. కాబట్టి ఇడ్లీ, దోస, పొంగల్ వంటి తేలిక పాటి ఆహారాలు తినడం ఆరోగ్యానికి మంచిది.

# "సీఎన్టీ టూ వరంగల్" సభకు గులాబి శ్రేణులు





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర సాధన కోసం పుట్టిన ప్రాంతీయ పార్టీ 25 వసంతాల వేడుకలను జరుపుకోవడం ఒక చరిత్ర అని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆరో వార్డు మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ అన్నారు. ఆదివారం వరంగల్ సభకు బయలుదేరే ముందు దొభీ ఘాట్ వద్ద ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ రాజ్యం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.రాబోయే రోజుల్లో గులాబి జెండా రెపరెపలాడుతుందిన్నారు. అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి దాదాపు మూడు వేల మంది వరంగల్ సభకు బయలు దేరుతున్నట్లు పాండు యాదవ్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి ప్రయాణం చేస్తున్నమన్నారు.ఆదివారం వరంగల్ జిల్లాలో పార్టీ రజతోత్సవ సభకు నియోజకవర్గం కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివస్తున్నారు. ఆదివారం ఉదయం 10.00 గంటలకు కంటోన్మెంట్ దోభిగట్ లో పార్టీ జెండానుఎగురవేసిన సీనియర్ నేత గజ్జెల నాగేష్ అనంతరం సభకు బయలుదేరారు బిఆర్ఎస్ సీనియర్ నేతలు.జెండా ఆవిష్కరణ చేసే ప్రాంతాలలో జెండాలు, తోరణాలతో సుందరంగా అలంకరణ చేసిన గులాబి శ్రేణులు.సభకు వచ్చే వారికోసం పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చారిత్రాత్మక సభకు బస్తీలు, కాలనీల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు సభ విజయవంతం చేసేందుకు బాధ్యతగా తీసుకోవాలని గజ్జెల నాగేష్ గుర్తు చేశారు. రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన ఉద్యమ పార్టీగా టిఆర్ఎస్ ఆవిర్భవించిందని చెప్పారు. 14 సంవత్సరాల పాటు అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రంను సాధించుకోవడం జరిగిందని తెలిపారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కేసిఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందని,దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు.కానీ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎంతో విసిగిపోయారు, ఎందుకు కాంగ్రెస్ ను గెలిపించామా అని ప్రజలు మదనపడుతున్నారని పేర్కొన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిధులు లేక అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము మోసపోయామని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారని,తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసిఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,జి.నివేదిత, మాజీ బోర్డు సభ్యులు శ్యాం కుమార్, లోక్ నాథ్ ,పలస సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్: కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ నేతృత్వంలో సుమారు వెయ్యి మంది బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వరంగల్ జిల్లాలో జరుగుతున్న రజతోత్సవ కార్యక్రమానికి బయలుదేరిన గులాబి దండు.ముద్దం నర్సింహా యాదవ్ మాట్లాడుతూ ఆరు అత్తపత్త లేదు,హస్తం పాతాళానికి చేరడం ఖాయమన్నారు. ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి అడ్రస్ లేదు! ఒక్కటంటే ఒక్కటి శంకుస్థాపన చేసిన దాఖలాలు లేవు విసిగిపోయిన ప్రజలు కేసిఆర్ పాలన కోరుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి డివిజన్ సీనియర్ బిఆర్ఎస్ నేత కర్రె జంగయ్య,జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్, కూకట్పల్లి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు అజాజ్ బాయ్ , డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్ర యాదగిరి, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉదయ్,చందు,రాజు, శ్రీనివాస్ రెడ్డి, పరుశురాం,పోచయ్య,అయిలీ,మట్టి శ్రీనివాస్, బోయిన్ పల్లి హోల్ సేల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బస్సును ఢీకొట్టిన లారీ.. ఎల్కతుర్తి సభకు వెళ్లలేకపోయిన బీఆర్ఎస్ శ్రేణులు




రామాయంపేట : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్తున్న బస్సును ఓ లారీ వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ఘటన రామాయంపేటలో జరిగింది. వివరాలలోకి వెళితే బీఆర్ఎస్ శ్రేణులతో వెళ్తున్న బస్సు సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం నుండి మెదక్ మీదుగా రామాయంపేట నుండి సిద్దిపేట రోడ్డుకు చేరుకుంది.అయితే రామాయంపేటలో మూలమలుపు వద్ద డ్రైవర్ లారీని వెనుకకు యూటర్న్ చేస్తుండగా బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సు అద్దం సైడ్‌కు పగిలిపోయి పాక్షికంగా ధ్వంసం అయ్యింది. ఈ ప్రమాదంలో ఎల్కతుర్తి వెళ్లే బీఆర్ఎస్ నాయకులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రామాయంపేట ఎస్సై బాలరాజు ఘటనా స్థలానికి చేరుకుని.. బస్సును ఢీకొట్టిన డ్రైవర్‌ను విచారణ చేపట్టాడు. ఎల్కతుర్తి వెళ్లేందుకు బస్సులో ఉన్న రాయికోడ్ బీఆర్ఎస్ నాయకులు ఈ ఘటనతో ఎల్కతుర్తి వెళ్లలేక రామాయంపేటలోనే ఉండిపోయారు. తాము కేసీఆర్ ప్రసంగం వినేందుకే సభకు వెళ్తున్నామని మార్గమధ్యంలో ప్రమాదం జరుగడం మా దురదృష్టమని బీఆర్ఎస్ నాయకులు వాపోయారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి



మక్తల్ : మహబూబ్‌నగర్ జిల్లాలో ఘోరం జరిగింది. మక్తల్ మండలంలోని రెండు గ్రామాల్లో పిడుగుపాటుకు గురై ఇద్దరు మృతి చెందారు. ఆదివారం వాతావరణంలో మార్పులో భాగంగా, ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడిన సంఘటనలో పిడుగుపాటుకు గురై ఇద్దరు వ్యక్తులు, ఒక ఎద్దు, ఆవు మృతి చెందింది .మధ్యాహ్నం రెండున్నర గంటలకు భారీ స్థాయిలో ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమై సూపర్‌పల్లి గ్రామం వద్ద పిడుగు పాటుకు గురై భవన నిర్మాణ కార్మికుడు అంజప్ప (30) అనే వ్యక్తి మృతి చెందాడు. దాదనపల్లి గ్రామంలో కురువ కురుమూర్తి (16) అనే యువకుడు సైతం పిడుగుపాటుకు గురై మృతి చెందాడు.మక్తల్ మున్సిపాలిటీలో 8వ వార్డు కొత్త గార్లపల్లిలో కర్రే లక్ష్మప్ప అనే రైతుకు చెందిన కాడెద్దులు వ్యవసాయ పొలంలో మేత మేస్తున్న క్రమంలో పిడుగు పడటంతో ఎద్దు పొలంలో మృతి చెందింది. వర్షానికి వరి పంటను కోసి ఆరబెట్టుకున్న ధాన్యం తడిసింది. మక్తల్ నియోజకవర్గంలో కృష్ణ మండలం కాందోటి గ్రామానికి చెందిన రైతు నూకల తాయప్ప వ్యవసాయ పొలంలో పిడుగు పడటంతో ఆవు మృతి చెందింది.

## నాడు వెక్కిరించిన గొంతులు.. నేడు మన వెన్నంటి వొచ్చేలా చేసిన ఘనత కేసీఆర్‌దే: బీఆర్ఎస్ నేత రాంరెడ్డి



తొగుట : తెలంగాణలోని సబ్బండ వర్గాలను తనతో కలుపుకొని.. దశాబ్ధాల కలను సాకారం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మండలంలోని వెంకట్రావుపేటలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిగారి శివయ్యతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధించుకున్న రాష్ట్రాన్ని కేసీఆర్ సకల జనుల ప్రగతి వేదికగా మార్చి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. తెలంగాణ రాక ముందు గుక్కెడు తాగు, సాగునీటి కోసం, కరెంటు కోసం అష్టకష్టాలు పడ్డామని గుర్తు చేశారు. నాడు తెలంగాణ అంటేనే వెక్కిరించిన గొంతులు, నేడు మన వెన్నంటి వొచ్చేలా చేసిన ఘనత కేసీఆర్ కార్యదీక్షా దక్షతకే దక్కుతుందన్నారు. నాడు తెలంగాణ వొస్తే ఏమొస్తాయో అని చెప్పిన కేసీఆర్.. నిధులు, నీళ్లు, నియామకాలు అందించి తెలంగాణ సాధనను ఫలప్రదం చేయడం జరిగిందన్నారు. రైతు బిడ్డగా రూ.65 వేల కోట్లు రైతు బంధు, రైతు బీమా పథకాల ద్వారా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని.. ఇది దేశ చరిత్రలో ఒక రికార్డు అన్నారు. తెలంగాణతోపాటు దేశ ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి వెన్నంటి నిలిచిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతతోపాటు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈడీ అధికారులకు మహేష్ బాబు లేఖ

### - మరో డేట్ ఇవ్వాలంటూ రిక్వెస్ట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రముఖ సినీ నటుడు మహేశ్ బాబు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరు కాలేదు. సాయి సూర్య డెవలపర్స్ అనే రియల్ ఎస్టేట్ సంస్థకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల వ్యవహారంలో మహేశ్ బాబు ఆదివారం ఈడీ ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే, ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆయన బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి రాలేదు. ఈ మేరకు తాను రాలేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ మహేశ్ బాబు ఈడీ అధికారులకు లేఖ రాశారు. వివరాల్లోకి వెళితే, సాయి సూర్య డెవలపర్స్, సురానా గ్రూప్ కంపెనీలకు మహేశ్ బాబు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ సంస్థల ప్రమోషన్ల కోసం ఆయనకు భారీ మొత్తంలో పారితోషికం అందినట్లు ఈడీ గుర్తించినట్లు సమాచారం. చెక్కుల రూపంలో రూ. 3.4 కోట్లు, నగదు రూపంలో రూ. 2.5 కోట్లు, మొత్తం కలిపి రూ. 5.90 కోట్లు ఆయన స్వీకరించారని ఈడీ వర్గాలు భావిస్తున్నాయి. మనీ లాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ సంస్థల్లో పెట్టుబడులు పెట్టేలా ప్రజలను ప్రోత్సహించారనే ఆరోపణల నేపథ్యంలో, ఈ నెల 22న ఈడీ అధికారులు మహేశ్ బాబుకు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసుల ప్రకారం, మహేశ్ బాబు ఆదివారం ఉదయం 10:30 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణ అధికారి ముందు హాజరు కావాల్సి ఉంది. అయితే, ఆయన విచారణకు హాజరుకాలేదు. తాను హాజరు కాలేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ మహేశ్ బాబు ఈడీకి ఒక లేఖ రాశారు. ప్రస్తుతం తాను ఒక సినిమా షూటింగ్‌లో చాలా బిజీగా ఉన్నానని, అందువల్ల నేడు విచారణకు రాలేకపోయానని మహేశ్ బాబు తన లేఖలో పేర్కొన్నారు. రేపు కూడా షూటింగ్ షెడ్యూల్ ఉన్నందున, విచారణకు హాజరయ్యేందుకు తనకు మరో తేదీని కేటాయించాలని ఆయన ఈడీ అధికారులను కోరారు. మహేశ్ బాబు అభ్యర్థనపై ఈడీ అధికారులు ఏ విధంగా స్పందిస్తారనేది వేచి చూడాలి.

## కారు ప్రమాదంలో తీవ్ర గాయాలు.. 20 ఏళ్లుగా కోమాలోనే యువరాజు..!



అతను సౌదీ రాజకుటుంబంలో పుట్టాడు. వేల కోట్ల రూపాయల సంపద ఉంది. కానీ అతను వాటిని అనుభవించలేకపోతున్నాడు. ఎందుకంటే ఓ కారు ప్రమాదంలో గాయపడి 20 ఏళ్లుగా కోమాలోనే ఉన్నాడు. ఏదైనా అద్భుతం జరిగి తమ కుమారుడు మళ్లీ ఈ ప్రపంచాన్ని చూస్తాడనే ఆశతో ఆ తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. ఇలా 20 ఏళ్లు గడిచినా అతడి ఆరోగ్యంలో ఏ మాత్రం పురోగతి లేదు. ఇదీ సౌదీ యువరాజు అల్-వహీద్ బిన్ ఖలీద్ బిన్ విషాద గాథ.నాడు 16 ఏళ్ల వయసులో కోమాలోకి వెళ్లిన యువరాజు అల్ వహీద్ బిన్ ఖలీద్ బిన్ తలాల్ ఇప్పుడు 36వ సంవత్సరంలోకి అడుగుపెట్టాడు. ఈ నెల 18న అతడికి 35 ఏళ్లు పూర్తయ్యి 36 ఏళ్లు వచ్చాయి. బిలియనీర్, యువరాజు అయిన ఖలీద్ బిన్ తలాల్ అల్ సౌద్ కుమారుడే అల్-వహీద్ బిన్ ఖలీద్ బిన్ తలాల్. అతడు బ్రిటన్‌లోని మిలిటరీ కాలేజీలో చదువుతుండేవాడు. 2005లో జరిగిన ఓ కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.అప్పటినుంచి కోమాలో ఉన్న ఆయనకు రియాద్‌లోని కింగ్ అబ్దుల్ అజీజ్ మెడికల్ సిటీ కాలేజీలో చికిత్స అందిస్తున్నారు. ట్యూబ్ ద్వారానే ఆహారం అందిస్తున్నారు. గడిచినా 20 ఏళ్లుగా కోమాలోనే ఉంటున్న యువరాజును 'స్లీపింగ్ ప్రిన్స్'గా పిలుస్తున్నారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న యువరాజు కోలుకునే అవకాశం లేదని భావించిన వైద్యులు, వెంటిలేటర్‌ను తొలగించాలని 2015లో సిఫారసు చేశారు.అయితే అతడి తండ్రి అందుకు నిరాకరించారు. ఎప్పుడైనా ఏదైనా అద్భుతం జరిగి తన కుమారుడు కోలుకోవచ్చనే ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రమాదంలో తన కుమారుడు చనిపోవాలని భగవంతుడు కోరుకుంటే.. ఇప్పుడు అతడు సమాధిలో ఉండేవాడని, కానీ అలా జరగలేదని చెప్పారు. అల్-వహీద్ తల్లి ప్రిన్సెస్ రీమా కూడా తనయుడు కోలుకుంటాడనే ఆశతో ఎదురుచూస్తున్నారు.అల్-వహీద్ బిన్ 2019లో ఓసారి కోలుకుంటున్నట్లు కనిపించింది. చేతివేళ్లు కదిలించడం, తలను అటూఇటూ తిప్పడం లాంటివి చేయడంతో యువరాజు కుటుంబంలో ఆశలు చిగురించాయి. కానీ ఆ తర్వాత ఎలాంటి పురోగతి కనిపించలేదు. ఈ క్రమంలో ఇటీవల 36 ఏళ్ల వయసులోకి అడుగుపెట్టాడు. ఈ నేపథ్యంలో యువరాజు ఆరోగ్యం మెరుగుపడాలని ప్రార్థిస్తూ సోషల్ మీడియాలో ఆయన మద్దతుదారులు పోస్టులు పెడుతున్నారు.

## బైక్‌ను ఢీకొట్టి బావిలోకి దూసుకెళ్లిన వాహనం.. ఆరుగురు దుర్మరణం..!

మధ్యప్రదేశ్‌లోని నారాయణగఢ్ పోలీస్‌స్టేషన్ పరిధి ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనదారుడు సహా వాహనంలో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. మరో నలుగురు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. ఉజ్జయిని జిల్లా ఉన్హేల్‌కు చెందిన అంతరి మాతాజీ దర్శానికి వ్యాన్‌లో బయలుదేరారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో వాహనం బుధ-తక్రావత్ ఫాంటా వద్ద బైక్‌ను ఢీకొట్టింది. ఆ తర్వాత అదుపు తప్పి రక్షణ గోడలేని బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో క్షతగాత్రులను రక్షించేందుకు బావిలోకి దిగిన మరో యువకుడు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో బైకర్ సైతం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. నీముచ్ జిల్లా మానస ప్రాంతంలోని అంతరి మాత ఆలయాన్ని దర్శించేందుకు ఉజ్జయిని జిల్లాలోని ఉన్హేల్ నుంచి పది మంది వ్యాన్‌లో బయలుదేరినట్లుగా పోలీసులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మూడేళ్ల బాలికతో సహా నలుగురుని కాపాడి మాండ్‌సౌర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న ప ముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా, కలెక్టర్ అదితి గార్గ్, ఎస్పీ అభిషేక్ ఆనంద్, ఇతర పోలీసుల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. వ్యాన్ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతోనే అదుపు తప్పి రోడ్డున పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. మృతుల సంఖ్య స్పష్టంగా లేదని.. ప్రమాదం సమయంలో వ్యాన్‌లో ఇద్దరు పిల్లలు సహా 13 మంది వరకు ఉన్నట్లుగా సమాచారం ఉందన్నారు. నలుగురిని ఆసుపత్రిలో చేర్పించారని.. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. బావిలో విష వాయువు ఉండడం ఇబ్బందికరంగా ఉందన్నారు.

## మే 2న అమరావతికి ప్రధాని మోదీ

### - మంత్రులు, అధికారులతో చంద్రబాబు సమీక్ష



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మే 2వ తేదీన అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు ఆదివారం సాయంత్రం మంత్రులు, ఉన్నతాధికారులతో ఉండవల్లిలోని తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. అమరావతి అందరి రాజధాని అని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరి రాజధానిగా అమరావతి నిర్మాణం సాగుతుందని అన్నారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధితో ముందుకెళుతున్నామని చంద్రబాబు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు.

ఈ పర్యటనలో భాగంగా, అమరావతిలో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో ప్రధాని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.ప్రధాని పర్యటన ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. మోదీ మే 2న మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం చేరుకుని, హెలికాప్టర్‌లో అమరావతికి బయలుదేరతారు. సాయంత్రం 4 గంటల నుంచి జరిగే సభలో పాల్గొంటారు. ఇందుకోసం వెలగపూడి సచివాలయం వెనుక 250 ఎకరాల్లో సభాస్థలి, హెలిప్యాడ్‌లు, పార్కింగ్ సహా భారీ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ 28 నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీలు నియమించారు. మోదీ పర్యటనలో దాదాపు లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అమరావతి పునఃప్రారంభానికి ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

## గొంతునొక్కి కుమార్తెను చంపి.. తల్లి ఆత్మహత్య

ముంబై: ఒక మహిళ తన కుమార్తె గొంతునొక్కి చంపింది. ఆ తర్వాత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె భర్త ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. ఘన్సోలీ ప్రాంతంలో నివసించే 26 ఏళ్ల ప్రియాంక కాంబ్లే దారుణ నిర్ణయం తీసుకున్నది. ఏప్రిల్ 23న రాత్రి వేళ నిద్రిస్తున్న ఆరేళ్ల కుమార్తె వైష్ణవి గొంతునొక్కి హత్య చేసింది. ఆ తర్వాత సీలింగ్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. తల్లీ, కుమార్తె మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గొంతునొక్కడం వల్ల ఆరేళ్ల బాలిక మరణించినట్లు నిర్ధారణ అయ్యింది. అయితే అధిక బీపీతో బాధపడుతున్న తన భార్య మానసిక ఒత్తిడికి గురవుతున్నదని ప్రియాంక భర్త పోలీసులకు తెలిపాడు. ఈ నేపథ్యంలో ఆమె ఈ దారుణానికి పాల్పడి ఉంటుందని చెప్పాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వికారాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం.. ముగ్గురు మృతి




వికారాబాద్ : వికారాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. కొడంగల్ మండలం ఐనన్‌పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. బొలేరో వాహనం - కారు ఢీకొని ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల నివాసాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కేసీఆర్ స్ఫూర్తితో నియోజకవర్గంలో వెలుగులు నింపాలి...

- పదేండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించాం
- 16నెలలు గడిచినా 16పైసలు పని చేయని కాంగ్రెస్
- ప్రజలకు ప్రయోజనం చేకూర్చని మంత్రి పదవి
- ప్రతి ఒక్కరు రాజ్యాంగం...ఉద్యమాన్ని అర్థం చేసుకోవాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి కోసం కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితో మంథని నియోజకవర్గంలో వెలుగులు నింపేందుకు పార్టీ శ్రేణులు పనిచేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలివెళ్తున్న సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల ఎదురుగా బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన ఆయన వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ అని, ఏ లక్ష్యం కోసమైతే ఆవిర్భవించిందో ఆ లక్ష్యాన్ని ముద్దాడి పదేండ్ల సుపరిపాలన అందించిందన్నారు. నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24ఏండ్లు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్‌లో నిర్వహించే బారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు, కుటుంబసభ్యులు, సైనికులు తరలివెళ్తున్నట్లు చెప్పారు. బహిరంగ సభలో కేసీఆర్ మాటలు వినేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని, ఆయన మాటలతోనే నియోజకవర్గంలో మార్పు రావాలన్నారు. ఆనాడు మహనీయుల స్ఫూర్తితోనే ఉద్యమం కొనసాగిందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు. అయితే నియోజకవర్గంలో మాత్రం ఆ మహనీయుడు అందించిన రాజ్యాంగం అమలు కావడం లేదన్నారు. ఒకే కుటుంబానికి 40ఏండ్లు అవకాశం ఇస్తే ఆ కుటుంబం బాగుపడుతుందే తప్ప ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతలేదని, కనీస వసతులు లేని నియోజకవర్గంగా మారిందన్నారు. ఏ ఉద్యమ స్ఫూర్తితో దేశానికి స్వాతంత్ర్యం, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా ఇక్కడ మాత్రం స్వాతంత్ర్యం రాలేదన్నారు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించామని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలలు గడుస్తున్న 16పైసల పని చేయలేదన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలకు మంత్రి పదవి ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చడం లేదని, అలంకారణ ప్రాయమేనని ఆయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం గురించి, ఉద్యమాల గురించి అర్థం అయితేనే నియోజవకర్గంలో పరిపాలన గురించి అర్థం అవుతుందని అన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ చేసే దిశా నిర్ధేశం నియోజకవర్గానికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. బహిరంగ సభకు వెళ్తున్నారని అనేక అడ్డంకులు ఇబ్బందులకు గురి చేశారని, పోస్టర్‌లు తొలగించడం, వాల్ రైటింగ్‌లు తీసేసినా ప్రజలు, అభిమానులు స్వచ్ఛందంగా సభకు తరలివెళ్తున్నారని ఆయన

## రాష్ట్ర కమిటీ సమావేశాల్లో పెద్దపల్లి జిల్లా రిపోర్టును ప్రవేశపెడుతున్న బూడిద గణేష్..



మంథని ( ప్రశ్న న్యూస్) నారాయణపేట జిల్లా మరికల్ పట్టణంలో రెండు రోజులపాటు జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాల్లో పాల్గొని పెద్దపెల్లి జిల్లా కార్యక్రమాలు భవిష్యత్ కర్తవ్యాల నివేదిక ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ..లి జిల్లాలలో అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని కూలీల బకాయి వేతనాలు విడుదల చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ ఉద్యోగుల వేతనాలు ఇవ్వాలని ఆత్మీయ భరోసా సహాయం అన్ని గ్రామాలలో కార్మికులకు ఇవ్వాలని అన్నారు. అలాగే రైతాంగానికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని అర్హులైన పేదలకు కింద స్థలాలు ఇచ్చి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించాలని రేషన్ కార్డులు ఇవ్వాలని మరియు పింఛన్లు మంజూరు చేసి మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ఇవ్వాలని ఈ వేదిక ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపెల్లి జిల్లాలో కార్మికుల కష్టజీవుల సమస్యల పరిష్కారం కొరకు జరుగుతున్న పోరాటాలకు రాష్ట్ర కమిటీ అండదండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట జిల్లా ప్రతినిధి ఏల్పుల సురేష్ ఉన్నారు.

## పితృదేవతల జ్ఞాపకార్థం మహా అన్నదానం-దాతలకు కృతజ్ఞతలు

- శ్రీ రాజరాజేశ్వరక్షేత్ర ఆర్యవైశ్య వాసవీ అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ నిర్వాహకులు : తాటికొండ వాణి-పవన్ కుమార్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర క్షేత్రం ఆర్యవైశ్య వాసవి అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయం ముందు దాతల సహకారంతో దాదాపు 300 మందికి అన్నదానం నిర్వహించారు. పితృదేవతల జ్ఞాపకార్థం మహేశ్వరునికి సాహిత్యంగా బియ్యం,పప్పు, ఉప్పు,కూరగాయలు తదితర నిత్యవసర వస్తువులను బ్రహ్మణోత్తములకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వాణి- పవన్ కుమార్ దంపతులు, ఆర్యవైశ్య సంఘం బిల్డింగ్ కమిటీ అధ్యక్షులు,మాజీ కో-ఆప్షన్ సభ్యులు కటుకూరి శ్రీనివాస్,నగుబోతు రఘురామ్, మేడిశెట్టి రాజు, కోటగిరి రాజేందర్,వైశ్య సంఘం నాయకులు ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాడికొండ పవన్ కుమార్ మాట్లాడుతూ, ప్రతీ అమావాస్యకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం, బ్రాహ్మణోత్తములకు సాహిత్యం అందించడం జరిగే అనుబంధాన్ని తెలిపారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి సహకరించిన దాతలందరికి ధన్యవాదాలు తెలుపుతూ, వారికి, వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీ రాజరాజేశ్వర స్వామి, కన్యకా పరమేశ్వరి, కాశీ అన్నపూర్ణ దేవతల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## వేములవాడ ఆలయ అభివృద్ధికి శృంగేరి పీఠం ఆశీస్సులు

- రాష్ట్ర విప్ : ఆది శ్రీనివాస్ నేతృత్వంలో కీలక భేటీ
- ఆలయ అభివృద్ధిపై చర్చించేందుకు ప్రభుత్వ అధికారులు, శృంగేరి ప్రతినిధులతో విస్తృత మంతనాలు



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై సమగ్ర చర్చలు జరిపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం శృంగేరి పీఠాన్ని చేరుకున్నారు. ఆయనతో కలిసి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ కమిషనర్ శ్రీధర్, ఎండోమెంట్ సలహాదారు గోవిందా హరి, రోడ్లు మరియు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహక అధికారి వినోద్ రెడ్డి, ప్రముఖ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, ఆలయ అర్చకులు శరత్, సురేష్ పాల్గొన్నారు. శృంగేరి పీఠం తరపున తెలంగాణ రాష్ట్ర బాధ్యులు రాధాకృష్ణ శర్మ, ఏఈ రామకిషన్ రావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను పురాతన సంప్రదాయాలకు భంగం కలగకుండా కొనసాగించాల్సిన అవసరంపై దృష్టి సారించారు. శృంగేరి పీఠం ఆశీస్సులతో దేవస్థానం అభివృద్ధికి అవసరమైన మార్గదర్శకాలను సిద్ధం చేయాలని నిర్ణయించారు.

## యువకుని మృతికి కారణమైన నలుగురు వ్యక్తుల రిమాండ్

- బోయినిపల్లి ఎస్సై : పృథ్వీధర్ గౌడ్




బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన సందరగిరి రాకేష్(24)అనే యువకుడు ఈనెల 22 న మండలంలోని మర్లపేట గ్రామ శివారులో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందిన నేపథ్యంలో మృతుని తండ్రి సందరగిరి మల్లేశం ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయడం జరిగిందని,మృతుని వద్ద లభ్యమైన మరణ వాంగ్మూలం ప్రకారం, నలుగురు వ్యక్తులు గూగుల్ షేర్ ద్వారా రాకేష్ వ్యక్తిగత ఫోటోలు పరస్పరం పంచుకోవడంతో పాటు, అవి బయట పెడతామని బెదిరించారని,ఫలితంగా మృతుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని విచారణలో తేలింది. మృతుడు తన పరువు పోతుందని భయపడి మర్లపేట గ్రామ శివారులోని చెరువులో చెట్టుకు ఉరివేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. విచారణలో బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన నలుగురు యువకులు మృతుడి మృతికి కారణమని నిర్ధారణ కావడంతో,వారిని అదుపులోకి తీసుకొని విచారించి,ఆదివారం రిమాండ్‌కు పంపించడం జరిగిందని బోయినిపల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ వెల్లడించారు.

## వేములవాడలో ఘనంగా "మన్ కీ బాత్" కార్యక్రమం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు మహాలక్ష్మి వీధిలో 157,158 బూత్‌లలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని వార్డు సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు ఏదుల అశోక్ ఆధ్వర్యంలో మామిండ్ల సందీప్, గొట్టం వెంకటేష్, గొట్టం శివకుమార్, మామిండ్ల కనక ప్రసాద్, పొన్నం సాయి, ఏదుల సాయి, బోయిని లత, గొట్టం సుగుణ, రేగుల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ సందేశాన్ని అందరూ ఆసక్తిగా విని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్ణయించుకున్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి



వేములవాడ,(ప్రశ్న న్యూస్) భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్‌ను బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని నాయకులు, కార్యకర్తలు ఆసక్తితో వీక్షించారు. ఈ సందర్భంగా జక్కుల తిరుపతి మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోదీ పరిపాలనతో దేశం సుభిక్షంగా,అభివృద్ధి మార్గంలో సాగుతుందని పేర్కొన్నారు. శత్రుదేశాలు ఉగ్రవాదులను ఉపయోగించి భద్రతను ప్రభావితం చేయాలన్న దుష్ప్రయత్నాలు మోదీ నేతృత్వంలో కట్టడి అవుతున్నాయని తెలిపారు. పహెల్గం దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించేందుకు భారత ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అదేవిధంగా, చంద్రయాన్-3 విజయంతో భారత్ చంద్రుడి ఉపరితలంపై అడుగుపెట్టిన ఘనతను సాధించినట్లు గుర్తు చేశారు. మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా కార్యక్రమాల ద్వారా దేశ యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్,మండల ఉపాధ్యక్షులు దానే తిరుపతి, బీజేపీ సీనియర్ నాయకులు చెట్టిపల్లి రవికిషోర్, ఆకుల బాబు, మంద రాజేందర్, తోట శేఖర్, గొల్లపల్లి వెంకటేష్, భూత్ అధ్యక్షులు ముష్కం సంజీవ్, సుంకరి నరేందర్, ఏడుమ్యకల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## "మన్ కీ బాత్" ప్రజలతో ప్రధాని భావాలు పంచుకునే ఉత్తమ కార్యక్రమం

- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా "మన్ కీ బాత్" కార్యక్రమం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన "మన్ కీ బాత్" 121వ ఎపిసోడ్‌ను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా దేశానికి కీలక సందేశాలను అందించారు. కాశ్మీర్ ఘటన గురించి ప్రస్తావిస్తూ, మోదీ "దేశ ప్రజలందరినీ ఈ ఘటన ఎంతగానో బాధించింది. ప్రతి చర్య తీవ్రంగా ఉంటుంది," అని అన్నారు. దేశ అభివృద్ధి కోసం విద్య, ఆరోగ్యం,అన్ని రంగాల్లో ప్రభుత్వం కృషి చేస్తోందని కూడా మోదీ స్పష్టమైన సందేశం



ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, "ప్రపంచ దేశాల్లో ఏ దేశ ప్రధాని చేయని విధంగా ప్రజలతో తన భావాలను పంచుకునే "మన్ కీ బాత్" కార్యక్రమం ప్రధాని మోదీ గొప్పతనానికి నిదర్శనం," అని ప్రశంసించారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రధానమంత్రి మోదీ మన్ కీ బాత్‌ను ఆసక్తిగా వీక్షిస్తున్నారు," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి మార్త సత్తయ్య వ్యవహరించారు. అలాగే బిజెపి సీనియర్ నాయకులు సంటి అంజిబాబు, గుడిసె మనోజ్, అన్నం నరసయ్య, మెరుగు లక్ష్మణ్, గుంటి కనకయ్య, జవ్వాది శేఖర్ తదితరులు, పట్టణ బిజెపి కమిటీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రతి బూత్ స్థాయిలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## మట్టి కిష్టవ్వకు మాజీ మంత్రి హరీష్ రావు ఘన నివాళి



**సిద్దిపేట్( ప్రశ్న న్యూస్)** నారాయణ రావు పేట మండలం జక్కపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టి బాల్ రెడ్డి తల్లి కిష్టవ్వ మృతి చెందారు. మాజీ మంత్రి హరీష్ రావు మృత దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ కిష్టవ కుమారుడు బాల్ రెడ్డి కి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి ధైర్యం చెప్పారు. కిష్టవ్వ కు నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభాల ఎల్లారెడ్డి జక్కాపూర్ మాజీ సర్పంచ్ దుర్గం పరశురాములు, కోడి దేవేందర్, మాజీ బి టి సి గురజాల బాల్ రెడ్డి, గోపాలపూర్, భానుచందర్, ఉప సర్పంచ్ కనకాంబరం గ్రామ శాఖ అధ్యక్షులు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## శుభం ట్రైలర్ అదిరిపోయిందిగా..!



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఈ మధ్య సినిమాలు కాస్త తగ్గించింది. మయోసైటిస్ వలన రెండేళ్ల పాటు సినిమాలకి బ్రేక్ ఇచ్చిన సామ్ ఇప్పుడు మళ్లీ వాటిపై ఫోకస్ పెట్టింది. ఎట్టకేలకి సమంత నటిగాను, నిర్మాతగాను అలరించేందుకు సిద్ధమైంది. సమంత నటిస్తూ నిర్మించిన శుభం చిత్రం మే 9న విడుదల కానుండగా, ప్రస్తుతం మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌తో కథ ఏంటో సింపుల్‌గా చెప్పే ప్రయత్నం చేశారు. ఊర్లోని మహిళలంతా రాత్రి 9 గంటలకు ప్రసారం అయ్యే సీరియల్‌కు అతుక్కు పోతుంటారు. అలా చూస్తూ దెయ్యాల్లా మారిపోతారు. ఇక ఇంట్లో మగాళ్లకి రక్షణ కరువు అవుతున్న సమయంలో ఓ మాతగా సమంత కనిపిస్తుంది.

### శ్రీలీలకు బాలీవుడ్‌లో

## మరో బంపర్ ఆఫర్!



టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్ శ్రీలీల బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. పుష్ప 2లోని కిస్సిక్ పాటకు దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్‌తో ఆమెకు బాలీవుడ్‌లో అవకాశాలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ చిత్రంలో నటిస్తున్న శ్రీలీలకు తాజాగా మరో భారీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. 'డ్రీమ్ గర్ల్' ఫేమ్ రాజ్ శాండిల్య దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా ఓ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం శ్రీలీల, అనన్య పాండేలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ప్రధాన హీరోయిన్‌గా శ్రీలీలకే అవకాశం దక్కే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

రాజ్ శాండిల్య కామెడీ చిత్రాలకు పేరుగాంచిన దర్శకుడు కావడంతో, ఈ చిత్రం కూడా అదే తరహాలో ఉండనుందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండనున్నారని టాక్. శ్రీలీల ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుసగా కనిపిస్తోంది. కార్తీక్ ఆర్యన్‌తో కలిసి చేస్తున్న సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రం విడుదల కాకముందే మరో స్టార్ హీరోతో నటించే అవకాశం దక్కించుకోవడం విశేషం. ఇక టాలీవుడ్‌లోనూ శ్రీలీల బిజీగానే ఉంది. ప్రస్తుతం మాస్ మహారాజ రవితేజతో కలిసి 'మాస్ జాతర' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేశాయి. దీంతో పాటు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పాటు మరికొన్ని తెలుగు ప్రాజెక్టులు కూడా శ్రీలీల చేతిలో ఉన్నాయి. శ్రీలీల దూకుడు చూస్తుంటే, రష్మిక మందన్నలాగే ఆమె కూడా బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదుగుతుందో లేదో వేచి చూడాలి.

### అతను నా మాట మాత్రమే

## వింటాడు!



'కేజీఎఫ్' ఫ్రాంచైజీ చిత్రాలతో యువతలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది కన్నడ భామ శ్రీనిధి శెట్టి. ఆమె నాని సరసన కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'హిట్-3' మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. శైలేష్ కొలను దర్శకుడు. ఈ సందర్భంగా శనివారం శ్రీనిధి శెట్టి పాత్రికేయులతో ముచ్చటించింది. 'హిట్-3'లో తాను మృదుల అనే పాత్రలో కనిపిస్తానని, స్వతంత్ర భావాలున్న యువతిగా తన పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుందని చెప్పింది.'సినిమాలో నాని పోషించిన అర్జున్ సర్కార్ క్యారెక్టర్ ఎంత ఇంటెన్స్‌గా ఉంటుందో ట్రైలర్‌లో చూశారు. ఆయన పాత్రకు పూర్తి భిన్నంగా మృదుల కనిపిస్తుంది. అయితే అర్జున్ సర్కార్..మృదుల మాట తప్పితే ఇంకెవరి మాట వినడు. అలా ఎందుకో చేస్తాడో తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే' అని తెలిపింది.ఈ సినిమా కోసం తెలుగులో సొంతంగా డబ్బింగ్ చెప్పానని, అచ్చ తెలుగు అమ్మాయిలా ఎలాంటి ఉచ్చారణ దోషాలు లేకుండా డబ్బింగ్ పర్‌ఫెక్ట్‌గా వచ్చిందని శ్రీనిధి శెట్టి పేర్కొంది. 'కేజీఎఫ్-3' గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ 'ఈ సినిమాలో నేను నటిస్తున్నానా? లేదా? అనే విషయం ఇప్పుడే చెప్పలేను. కొంతకాలం నిరీక్షించాల్సిందే. హిందీ 'రామాయణ' చిత్రంలో సీత క్యారెక్టర్‌ను నేను తిరస్కరించానని వార్తలొచ్చాయి. అవన్నీ అబద్ధం. అంత గొప్ప పాత్రను రిజెక్ట్ చేసే స్థాయి నాది కాదు. అయితే ఆ సినిమా కోసం ఆడిషన్ మాత్రం ఇచ్చాను. ఆ తర్వాత వాళ్ల నుంచి ఎలాంటి పిలుపు రాలేదు. సాయిపల్లవిని సీత పాత్ర కోసం ఎంపిక చేశారు' అని శ్రీనిధి శెట్టి తెలిపింది.



### గత లవ్ ఫెయిల్యూర్స్ పై

## శ్రుతి హాసన్ ఓపెన్ కామెంట్స్

ప్రముఖ నటి శ్రుతి హాసన్ తన వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు, బ్రేకప్‌ల గురించి ఎప్పుడూ దాపరికం లేకుండా మాట్లాడుతూ ఉంటారు. ఇటీవల ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఆమె తన గత సంబంధాలు, వాటి వల్ల నేర్చుకున్న పాఠాలు, తనకున్న రిగ్రెట్స్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. జీవితంలో ఏమైనా రిగ్రెట్స్ ఉన్నాయా అని అడిగిన ప్రశ్నకు శ్రుతి స్పందిస్తూ, "కొంతమంది చాలా విలువైన వ్యక్తులను నేను బాధపెట్టాను. అలా చేసి ఉండాల్సింది కాదు అనిపిస్తుంది. దాని గురించి ఇప్పుడు కూడా బాధపడుతూ, క్షమాపణలు కోరుతుంటాను. మిగతా విషయాల్లో నాకు ఎలాంటి రిగ్రెట్స్ లేవు" అని అన్నారు. తాను కొన్నిసార్లు సరదాగా, అనాలోచితంగా ప్రవర్తించినా, ఇతరులను బాధపెట్టడం మాత్రం తనకు బాధ కలిగిస్తుందని ఆమె తెలిపారు. తన ప్రేమకథలు, బ్రేకప్‌ల గురించి మాట్లాడుతూ, "మన అందరి జీవితంలో ఒక ప్రమాదకరమైన మాజీ ఉంటారు. అది తప్ప, మిగతా బంధాలను ఎలాంటి పశ్చాత్తాపం లేకుండానే ముగించాను. ఇతడు ఎన్నో బాయ్‌ఫ్రెండ్ అని కొందరు అడుగుతుంటారు. వారికి అది కేవలం ఒక నంబర్. కానీ నాకు, నేను కోరుకున్న ప్రేమను పొందడంలో విఫలమయ్యాను అనేదానికి గుర్తు. అందుకే నేను దాని గురించి సిగ్గుపడను, కానీ మనిషిగా కొంచెం బాధ ఉంటుంది" అని శ్రుతి వివరించారు. రిలేషన్ షిప్ లో తాను ఎల్లప్పుడూ నిజాయితీగానే ఉన్నానని, భాగస్వాములతో విడిపోయినప్పుడు వారిని నిందించలేదని కూడా ఆమె స్పష్టం చేశారు. తన వైఫల్యాల నుంచి ఎంతో నేర్చుకున్నానని, వాటిని ఎదుగుదలకు సోపానాలుగా భావిస్తానని శ్రుతి పేర్కొన్నారు. సినిమాల విషయానికొస్తే, గతేడాది 'వీరసింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య', 'సలార్' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించిన శ్రుతి, ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'కూలీ' చిత్రంలో నటిస్తున్నారు.

### వెంకీ అట్లూరితో

## సూర్య కొత్త ప్రాజెక్ట్



ప్రముఖ తమిళ నటుడు సూర్య తన తదుపరి చిత్రాన్ని తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన తన తదుపరి చిత్రం 'రెట్రో' ప్రీ-రిలీజ్ వేడుకలో సూర్య ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనుంది. దుల్కర్ సల్మాన్‌తో వెంకీ అట్లూరి ఇటీవల తెరకెక్కించిన 'లక్కీ భాస్కర్' చిత్రం మంచి విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఫైనాన్షియల్ క్రైమ్ డ్రామాగా వచ్చిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా విజయవంతమైంది. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ.. "ఈ రోజు నేనొక విషయం చెప్పాలి. ఈ ప్రయాణం అల్లు అరవింద్‌తో మొదలైంది. ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వంశీ, నా సోదరుడు వెంకీతో కలుస్తున్నాం. ఇదే నా తదుపరి చిత్రం. అందరూ అడుగుతున్నట్లుగా, చాలా కాలం తర్వాత మంచి ప్రతిభావంతులతో కలిసి నా తదుపరి తమిళ చిత్రాన్ని ప్రియమైన వెంకీతో చేస్తున్నాను. మే నెల నుంచి మా ప్రాజెక్ట్ మొదలవుతుంది. ఇకపై హైదరాబాద్‌లో ఎక్కువ సమయం గడుపుతాను, ఇక్కడే ఎక్కువ షూటింగ్ ఉంటుంది. మీ అందరి ప్రేమ, ఆశీస్సులు కావాలి. ఇది కచ్చితంగా ఒక అందమైన ప్రయాణం అవుతుందని నమ్ముతున్నాను" అని తెలిపారు. ప్రస్తుతం సూర్య చేతిలో పలు ప్రాజెక్టులు ఉన్నాయి. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో నటిస్తున్న 'రెట్రో' మే 1న విడుదల కానుంది. దీంతో పాటు వెట్రిమారన్‌తో 'వాడివాసల్', ఆర్.జె. బాలాజీ దర్శకత్వంలో మరో సినిమా ( చ%ాబతీఱఖ%45) కూడా చేస్తున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నాని, శ్రీనిధి శెట్టి

టాలీవుడ్ నటుడు నాని, నటి శ్రీనిధి శెట్టి ఆదివారం ఉదయం తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అలిపిరి నుంచి మెట్లమార్గంలో ఉదయం తిరుమల చేరుకున్న నటులుకి తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) అధికారులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు నాని, శ్రీనిధిని ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మేకర్స్ ప్రమోషన్స్‌లో షురూ చేశారు. ఇందులో భాగంగానే నేడు తిరుమలకి వెళ్లి స్వామివారి దర్శనం చేసుకున్నారు నటులు.



# రాజన్న ఆలయ విస్తరణకు శ్రీకారం

- శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ ఆదేశాల మేరకు ప్రారంభం కానున్నఆలయ విస్తరణ పనులు





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో శృంగేరి పీఠాధిపతి ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్, కమిషనర్ శ్రీధర్ ఆదివారం కలిశారు.ఆలయ నమూనాలను పరిశీలించి ముందుకు వెళ్లాలని శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి సూచించారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి అర్చకులచే ఏకాంతంగా యధావిధిగా పూజలు కొనసాగనున్నాయి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణకు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి వారి అనుమతులతో పనులు ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ విప్,వేములవాడ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్,దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ లు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి గారినీ కలసి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణ పై వారితో విపులంగా చర్చించారు.గతంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీఎమ్ఓ ఓఎస్డీ శ్రీనివాసులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు రెండు సార్లు శృంగేరి పీఠాన్ని సందర్శించి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి వారి అనుమతులు తీసుకొని వెళ్లడం జరిగింది. తదుపరి మూడవ సారి విజయవాడకి దేవాదాయ అడ్వైజర్ గోవిందా హరి,ఆర్కిటెక్టివ్ సూర్యనారాయణమూర్తి లు కలసి వెళ్లి పీఠాధిపతి అనుమతులు తీసుకొని వెళ్లడం జరిగింది.గత నవంబర్ 20 న రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖా , ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు మంత్రుల సమక్షంలో శంకుస్థాపన చేయడం జరిగింది.తదుపరి రాజన్న ఆలయ విస్తరణకు టెండర్లు వేసే క్రమంలో తుదినమునాలను తీసుకొని శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామీ వారి అనుమతులు ఇవ్వాలని కోరడం జరిగింది. సుదీర్ఘ చర్చల అనంతరం, ప్రతి అభివృద్ధి పనిని క్షుణ్ణంగా పరిశీలించి ఆలయ విస్తరణ పై ముందుకు వెళ్లాల్సిందిగా స్వామివారు తెలిపారు. రాజన్న ఆలయ విస్తరణ పనులు జరిగే క్రమంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ప్రతినిత్యం నిర్వహించే చతుస్కాల పూజలు, మహానివేదన,నిత్య పూజ కైంకర్యాలు, యధావిధిగా ఏకాంతంగా దేవాలయ అర్చక బృందంచే ఏకాంతంగా జరపబడుతాయి.భక్తుల సౌకర్యార్థం ఆర్జిత సేవలు భీమేశ్వర ఆలయంలో జరుపబడుటకు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి వారు తాత్కాలికంగా క్యూలైన్ల నిర్మాణం, అభిషేక మండపాలు,కళ్యాణ మండపాల నిర్మాణం కోసం అనుమతులు ఇవ్వడం జరిగింది.వారి వెంట ఎండోమెంట్ సలహాదారు గోవిందా హరి, ఆర్%ు%బి సిఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, అర్చకులు శరత్, సురేష్,శృంగేరి పీఠం తెలంగాణ బాధ్యులు రాధాకృష్ణ శర్మ,ఏఈ రామకిషన్ రావు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లనే

## మాదిగలకు 9 శాతం రిజర్వేషన్

- పిడమర్తి రవి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్
- ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వల్లనే మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ వచ్చిందని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. ఆదివారం మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకన్నారు. అనంతరం డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన మంత్రులందరు కలిసి మాదిగలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తూ తొమ్మిది శాతం రిజర్వేషన్ ఇచ్చే విధంగా కృషి చేశారని ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ తోనే సాధ్యమైందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు కాంగ్రెస్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి చిన్నయ్య ముదిరాజ్, మీసాల మల్లేష్, కుండ ప్రవీణ్ కుమార్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ సభకు బయలుదేరిన కార్యకర్తలు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** ధర్పల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల టిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున వరంగల్ లో జరుగుతున్న సభకు తరలి వెళ్లారు. ధర్పల్లి మండల గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు వరంగల్ లో జరుగుతున్న టిఆర్ఎస్ సభకు ఉదయం నుంచి గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారు రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ సత్తా చాటుకుంటామని నాయకులు శపథం చేశారు.

ఈ సభకు బయలుదేరుతున్న నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందఅని రాబోయే పార్టీ బి ఆర్ ఎస్ అని ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఈ సభ సక్సెస్ తోనే విషయం తేటతెలమవుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తామని రైతు బంధు ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ లేదని రైతు బంధువయని బతుకమ్మ చీరలు ఎటు పోయే ఇందిరమ్మ ఇల్లు ఎటువాయని ఇందిరమ్మ భరోసా ఎటు పోయాయని మహాలక్ష్మి తులం బంగారం ఏటు వాయాని చివరికి ఇచ్చిన హామీలు తీర్చలేక కాంగ్రెస్ పార్టీ ఎటువాయని ప్రజలు అంటున్నారు

## వైఫై,కూలర్ లను ప్రారంభించిన ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల గ్రంథాలయంలో ఐదు లక్షలతో మరమ్మతులు పనులు పూర్తి చేశారూ నెల రోజుల క్రితం గ్రంథాలయ పనుల పరిశీలనకు వచ్చిన జిల్లా గ్రంథాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఎండాకాలంలో ఎండవేడిని తట్టుకోలేని పాఠకులకొరకు కూలర్ తో పాటు వైఫై ను కూడా ప్రారంభించడం జరిగింది. నెల రోజుల క్రితం ధర్పల్లి గ్రంథాలయంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజిరెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు పనులు నెరవేర్చారు, గ్రూపు వన్ అటువంటి పరీక్షలు రాయడానికి విద్యార్థులు ముందుకు వస్తే లైబ్రరీ సమయం పాలనలో వచ్చినా వాళ్లకు ఎవరైతే పోటీ పరీక్షలు రాయాలనుకుంటున్నరో వారికి రెండు కంప్యూటర్లు మంజూరు ఇచ్చారు. అవి త్వరలో సమకూరుస్తారు అలాంటి కంప్యూటర్లను విద్యావంతులు వినియోగించుకోవాలని తెలుపుతు న్నారు.శాఖ గ్రంథ పాలకులు కిషన్ అందరికి అందుబాటులో ఉంటూ విద్యార్థులకు పూర్తి సహయ సహకారాలు అందిస్తారని కోరుకుంటున్నాం ఇక్కడ ఉన్నటువంటి వాళ్లకు సౌకర్యాలను మెరుగుపరచడంలో చైర్మన్ తీసుకున్న చొరవను అభినందిస్తున్నారు. ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్,జెసిబి సీను, అధికార ప్రతినిధి చేలిమెల నరసయ్య, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, బాలు నాయక్, పోతరాజు, అబ్దుల్ హమీద్, గ్రంథ పాలకులు కిషన్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన ఏ.టి. యాదవ్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఏ టి యాదవ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందజేసి, మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజల సమస్యలపై కాసేపు చర్చించారు.

### తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

## 21వ వార్డులో జెండా ఆవిష్కరణ





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం 21వ వార్డులోని ఉప్పుగడ్డ వీధిలో, మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్ ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నేత పొలాస నరేందర్ జెండాను ఆవిష్కరించారు.జెండా ఆవిష్కరణ సందర్భంగా పొలాస నరేందర్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం, రాష్ట్రం కోసం వందలాది మంది పోరాటాల ఫలితంగా జరిగిందని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలపై జరిగిన అన్యాయం గురించి మాట్లాడారు.ముఖ్యంగా నీళ్ళు,నిధులు,పథకాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టి, తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడింది. దీనితో, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించగలిగింది" అని అన్నారు.ఇక, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చే దిశలో సీఎం కేసీఆర్ చేసిన ప్రయత్నాలు, ప్రజల అభిమానం తో బాగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. పేదల సంక్షేమానికి పెట్టిన దృష్టిని అభినందించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నేతలు నరాల శేఖర్, దమ్మ భాస్కర్, నేరెళ్ల మహేష్, చల్ల దిలీప్, రెగుల మధు, అవుటు బాబు, అమూల్య సంజీవ్, తోట రాకేష్, మామైండ్ల రాము, మెరుగు ప్రేమ్, మమిండ్ల సన్నీ, నరాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టీమ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళి




**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 28 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ అమానుష దాడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలాన్ని రేపింది. ఈ దారుణ ఘటనను నిరసిస్తూ, "ఉగ్రవాదం నశించాలి" అంటూ నినాదాలు చేస్తూ, వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఎస్ టీమ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ సమగ్రతను భగ్నం చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు."ఒకవైపు మన సైనిక బలగాలు దేశ రక్షణ కోసం నిత్యం అపార త్యాగాలు చేస్తుంటే, అశాంతి కలిగించడమే లక్ష్యంగా ఉగ్రవాదులు అమాయకులపై దాడులకు పాల్పడుతున్నారు" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దేశ ప్రజలంతా కుల, మతాలకతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక్కటై, జాతీయ ఐక్యతను ప్రతిబింబించాలన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపడానికి మరింత కఠినమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న అరాచకులపై కేంద్రం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు.

## గంజివాగు హై లెవల్ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని " బైక్ ర్యాలీ"

- బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి
- స్తంభంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ : అక్కెనపల్లి జ్యోతి-కరుణాకర్




**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండలంలోని స్తంభంపల్లి గ్రామ శివారులోగల గంజివాగు హై లెవల్ బ్రిడ్జీ నిర్మాణం అసంపూర్తిగా,నత్తనడకన సాగుతున్న వంతెన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరుతూ ఈనెల 16 న స్తంభంపల్లి గ్రామం నుండి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు మండలంలోని బోయినిపల్లి, స్తంభంపల్లి, గుండన్నపల్లి, బూరుగుపల్లి, కోరేం, తడగొండ, తదితర గ్రామాల ప్రజలు స్తంభంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అక్కెనపల్లి జ్యోతి-కరుణాకర్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి,జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించి, నిరసన తెలియజేసినట్లు,అయినా అధికారుల్లో చలనం లేకపోవడంతో ఈనెల 28 న స్తంభంపల్లి గ్రామం నుంచి ఉదయం 9:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు "బైక్ ర్యాలీ"నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు, యువత అధికసంఖ్యలో హాజరై, గంజివాగు నూతన హై లెవల్ వంతెన నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని స్తంభంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అక్కెనపల్లి జ్యోతి-కరుణాకర్ దంపతులు పిలుపునిచ్చారు.

## రాజ్యాంగంపై బీజేపీ కుట్రలను తిప్పికొడదాం:ఆత్రం సుగుణక్క



**ఆసిఫాబాద్(ప్రశ్నన్యూస్)** రాజ్యాంగాన్ని మార్చాలనే బీజేపీ కుట్రలను ప్రతి పౌరుడు తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.కుమురంభీమ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ పట్టణంలో జరిగిన 'సంవిధాన్ బచావో' సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయం చైర్మన్ ప్రొఫెసర్ రియాజ్, డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, ఎమ్మెల్సీ దండే విట్టల్ తో కలిసి సుగుణక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ దేశంకోసం బలిదానాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసం, దేశంలో లౌకికవాదం, ఐక్యత కోసం పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడడం దురదృష్టకరమని పేర్కొన్నారు. స్వయం ప్రతిపత్తిగల న్యాయ వ్యవస్థ, ఎన్నికల కమిషన్‌తో పాటు మీడియా వంటి రంగాలపై బీజేపీ ఒత్తిడి తెస్తోందని విమర్శించారు.ఏకపక్షంగా 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లును ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టడం బీజేపీ నియంతృత్వ పోకడలకు నిదర్శనమన్నారు. ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన మన రాజ్యాంగంపై, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై రాజకీయ కుట్రలకు తెరలేపి బడుగు బలహీన, మైనారిటీ వర్గాల్లో బీజేపీ తీవ్ర భయాందోళనలు సృష్టిస్తోందన్నారు. బీజేపీ పాలనలో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థతో దేశంలో నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల నడ్డి విరుగుతోందన్నారు. నియంతృత్వ పోకడలతో ప్రజలను ఇబ్బందుల పాల్జేస్తున్న మోదీ పాలనకు వ్యతిరేకంగా మహాత్మాగాంధీ స్ఫూర్తి, సిద్ధాంతాల మార్గదర్శకంలో ఉద్యమించేలా ప్రజలను కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె శ్యామ్ , ఆసిబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యామ్ నాయక్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరిది ఏకాభిప్రాయం.?

## - కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒకే మాట, ఒకే విధానం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి, మాజీ సీఎం కేసీఆర్‌కు ఒక్క విషయంలోనూ పడదన్నది తెలంగాణ ప్రజలందరికి తెలుసు. ఇద్దరూ రాజకీయ ప్రత్యర్థులు కావటంతో ప్రతి విషయంలో ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకోవటమే కాకుండా ఒకరి విధానాలను మరొకరు అదే స్థాయిలో వ్యతిరేకించుకుంటుంటారు. వీళ్లిద్దరికీ ఏ విషయంలోనూ ఏకాభిప్రాయం ఉందన్నది అందరికీ తెలిసిందే. ఒకవేళ ఉన్నా దాన్ని బహిరంగపర్చలేని పరిస్థితులు. అయితే ఆసక్తికర విషయమేమిటంటే వీళ్లిద్దరు ఒక్క విషయంలో మాత్రం ఒకే మాట వినిపిస్తున్నారు. ఒకే విధానాన్ని అవలంభించనున్నట్లు తెలుస్తోంది. మరి వీళ్లిద్దరినీ ఒకే లైన్‌లో పెట్టిన ఆ విషయమేంటీ అనేగా మీ డౌటనుమానం. ప్రస్తుతం తెలంగాణ- చత్తీస్ గడ్ సరిహద్దులో ఆపరేషన్ కగార్ పేరుతో భీకర కాల్పులు జరుపుతూ మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే సుమారు 30 మంది నక్సలైట్లను కేంద్ర బలగాలు మట్టుబెట్టినట్టు తెలుస్తోంది. కాగా ఈ నేపథ్యంలోనే మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని శాంతి చర్చల కమిటీ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సీఎంకు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలోనే చూస్తుందని, శాంతి భద్రతల అంశంగా పరిగణించదని స్పష్టం చేశారు. నక్సల్స్‌తో చర్చలు జరిపిన అనుభవం జానారెడ్డికి ఉందని, ఈ అంశంపై ఆయన సలహాలు, సూచనలు తీసుకుని మంత్రులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మరోవైపు, ఇదే విషయంపై బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. వరంగల్‌లో ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ప్రసంగించిన కేసీఆర్ 'ఆపరేషన్ కగార్'ను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ప్రజలను, గిరిజన యువకులను ఊచకోత కోస్తున్నారని కేసీఆర్ ఆరోపించారు. అధికారం చేతిలో ఉందని ప్రాణాలు తీసుకుంటూ పోవడం ప్రజాస్వామ్యంలో కరెక్ట్ కాదని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. మావోయిస్టులు శాంతి చర్చలకు వస్తామని చెబుతున్నారని వెంటనే కూంబింగ్, కాల్పులు ఆపి వారితో చర్చలకు ముందుకు రావాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ఆపి, శాంతి చర్చలు జరపాలని కోరుతూ తమ పార్టీ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తుందని కేసీఆర్ ప్రకటించారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని శాంతి కమిటీ సీఎం రేవంత్ రెడ్డిని కోరడం, అదే సమయంలో కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం తెలంగాణ



రాజకీయాల్లో ఆసక్తికర పరిణామంగా మారింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

# ఆదర్శ్‌నగర్ లో అక్రమ అదనపు అంతస్తుల నిర్మాణాలు

**- ఎలాంటి సెట్‌బ్యాక్స్ లేకుండా సెల్లార్, పెంట్ హౌస్ల నిర్మాణం**

**- నోరుమెదపని టౌన్ ప్లానింగ్ అధికారులు**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి సర్కిల్ పరిధి శేరిలింగంపల్లి డివిజన్ ఆదర్శ్ నగర్ లో ఓ ఇంటి యజమాని పర్మిషన్ తీసుకున్న దానికంటే అదనంగా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. శేరిలింగంపల్లి డివిజన్ ఆదర్శ్ నగర్ లో సర్వే నెంబర్ 58/1 ప్లాట్ నెంబర్ 9,10 లో జీహెచ్ఎంసీ నుంచి తీసుకున్న పర్మిషన్ కన్నా అడిషనల్ గా సెల్లార్ పెంట్ హౌస్ నిర్మాణం జరుగుతున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు నోరుమెదపకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి నిబంధనలు పాటించకుండా నిర్మాణం చేపట్టడం ఏంటని, అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు లేని నిర్మాణలపై కఠనంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.



# ఇంటి పై పడిన పిడుగు తప్పిన ప్రమాదం



గద్వాల(ప్రశ్న న్యూస్) మల్దకల్ మండలం మేకల సోంపల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన ఉరుములు మెరుపుల వర్షానికి రవి ప్రకాష్ ఇంటిపై పిడుగు పడటంతో వాటర్ ట్యాంక్ ధ్వంసం అయి గది లోపలికి రంధ్రం ఏర్పడింది. కుటుంబం ఆ గదిలో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని రవి ప్రకాష్ తెలిపారు.

# కమలానికి కొత్త నేత.?

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ బీజేపీలో నాయకత్వ సమస్య ఇబ్బందికరంగా మారినట్లు కనిపిస్తుంది. కేవలం టీడీపీ, జనసేనతో కలసి పోటీ చేయడం వల్లనే ఆ మాత్రం నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచింది. లేకుంటే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలం ఒక్క శాతం ఓట్లు మాత్రమే. అంటే దీనికి ప్రధాన కారణం నాయకత్వ లేమి అని కేంద్ర నాయకత్వం కూడా నిర్ధారణకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి నుంచే కాదు, తొలి నుంచి ఈ సమస్య ఉంది. టీడీపీతో జట్టుకడితేనే నాలుగు స్థానాలు సాధించి ఇటు శాసనసభలోనూ, అటు పార్లమెంటులోనూ కమలం పార్టీ అడుగు పెడుతుంది. పేరున్న నేతలున్నప్పటికీ వారు రాష్ట్ర స్థాయిలో ఓటర్లను ప్రభావితం చేయగలవారు ఎవరూ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని చెప్పకతప్పదు.



**- ఎవరి ప్రభావం..**

గత ఎన్నికల్లో పురంద్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ ఆమె ప్రభావం పనిచేసింది తక్కువేనని చెప్పాలి. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసినప్పుడు పురంద్రీశ్వరి ఎన్టీఆర్ కుమార్తె అయినప్పటికీ విశాఖలో ఓటమి పాలయ్యారు. సో.. పురంద్రీశ్వరి అయినా అంతకు ముందు సోము వీర్రాజు అయినా ఆ ముందు కన్నా లక్ష్మీనారాయణ అయినా పార్టీ ఓటు బ్యాంకును పెంచే ప్రయత్నం చేయలేదు. అంటే వారికి అంతా సత్తా లేదు. మోదీ చరిష్మా కూడా ఏపీలో పెద్దగా పనిచేయకపోవడంతో ఇతర పార్టీల పైన ఆధారపడి గెలవాల్సిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. సామాజికవర్గాల వారీగా, ఆస్తుల పరంగా చూసినా అంతే. ఏ మాత్రం పనిచేయదన్నది గత కొన్ని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి.

**- పురంద్రీశ్వరిని మార్చాలని..**

అయితే ఇప్పుడు పురంద్రీశ్వరిని మార్చాలని కేంద్ర నాయకత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ పదవిని ఎవరికి ఇవ్వాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఎవరికి ఇచ్చినా ఒరిగేదేమీ లేదన్న సంగతి తెలిసినా పార్టీని కొంతైనా ఊపు కలిగించేలా తీసుకెళ్లే నేత కోసం కేంద్ర నాయకత్వం అన్వేషిస్తుందని తెలిసింది. పురంద్రీశ్వరికి పదోన్నతి ఇచ్చి ఇక్కడ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరిని నియమిస్తారన్న ప్రచారం కూడా జరుగుతుంది. సుజనా చౌదరి అయితే ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఆయనకు పదవి ఇస్తే పార్టీ కార్యక్రమాలను విరివిగా నిర్వహించే అవకాశముందని ఆయనను ఎంపిక చేస్తారన్నది కూడా గత కొంతకాలంగా వినపడుతుంది.

**- సామాజికవర్గం కోణంలో..**

కానీ పురంద్రీశ్వరి, సుజనా చౌదరి ఒకే సామాజికవర్గం కావడంతో ఈసారి బీసీలకు పదవి ఇవ్వాలని డిమాండ్ వినపడుతుంది. జనసేనలో కాపు సామాజికవర్గానికి చెందిన పవన్ కల్యాణ్ అధినేతగా ఉండగా, టీడీపీకి చంద్రబాబు ఉన్నారు. ఈ రెండు సామాజికవర్గాలు కాకుండా బీసీలకు అప్పగిస్తే ఆ ఓటు బ్యాంకును తెచ్చుకునేందుకు అవకాశముంటుందని భావిస్తున్నారు. మరొకవైపు రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా కొన్ని పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెబుతున్నారు. అయితే ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వం ఆలోచనలు మారుతుండటంతో చివరకు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారన్నది తేల్చరు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో పార్టీ పదవి ఎవరికిస్తే ఆ సామాజికవర్గం కాకుండా వేరే సామాజికవర్గానికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వనున్నారన్న టాక్ బలంగా వినపడుతుంది.

# గోవిందప్ప బాలాజీ దొరికితే భారతి సిమెంట్స్ సీజ్.?

అమరావతి (ప్రశ్న న్యూస్) గోవిందప్ప బాలాజీ. ఇప్పుడీ పేరు తాడేపల్లిలో ప్రముఖంగా వినిపిస్తోంది. ఎవరు దొరికినా పర్వాలేదు ఆయన మాత్రం దొరకకూడదని తాడేపల్లిలోని అత్యున్నత వర్గాలు ఆయనను దాచి పెడుతున్నాయి. ఈ గోవిందప్ప బాలాజీ ఎవరో కాదు భారతి సిమెంట్స్ ఆర్థిక వ్యవహాలన్నీ చూసే వ్యక్తి. అలాగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి కూడా ఆయనేనని చెబుతున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత లిక్కర్ స్కాంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చిన తర్వాత సీఐడీ లాగుతున్న తీగ తమ దాకా వచ్చిందని తెలిసిన తర్వాత ఆయనను అజ్ఞాతంలోకి పంపేశారని ఈ గోవిందప్ప బాలాజీ చాలా సొమ్మును భారతి సిమెంట్స్‌లోకి ప్రవహింప చేశారు.

ఆ సొమ్ము ఎక్కడిది అన్నది రాబట్టాల్సి ఉంది. నిజానికి అసలు భారతి సిమెంట్స్ జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి చెందినది కాదు. అందులో మెజార్టీ వాటాలు అంటే 51శాతం ఫ్రాన్స్ కు చెందిన వికాట్ అనే కంపెనీ కొనేసింది. కానీ ఆ కంపెనీకి చెందిన వాళ్లెవరూ పట్టించుకోరు. అన్నీ భారతి రెడ్డి కనుసన్నల్లోనే జరుగుతాయి. ఎప్పుడో పదిహేళ్ల క్రితమే రెండు వేల కోట్లు పెట్టి భారతి సిమెంట్స్ ను కైవసం చేసుకుని దాన్ని అమ్మినవారికే వదిలి పెట్టిపోయే మహానుభావులు ఎవరు ఉంటారు.? ఇందులో ఏదో తిరకాసు ఉండకపోతే. అవన్నీ దొరికిపోతాయన్న భయంతోనే ఇప్పుడు గోవిందప్ప బాలాజీని దాచి పెట్టేసారని ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడ దాచినా ఎప్పుడో ఒకప్పుడు దొరకాల్సిందే. గుట్టు బయటకు లాగాల్సిందే. అయితే ఈ వ్యవహారాలన్నీ జగన్ ను దాటి ఆయన సతీమణి వద్దకు వెళ్తాయనే ఎక్కువ మంది వైసీపీ పెద్దలు ఆందోళన చెందుతున్నారు. భారతి ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప బాలాజీ దొరికితే చాలా విషయాలను ఆయన చెప్పకూడదనుకున్నా బయటకు లాగేస్తారు. అదే అసలు టెన్షన్ నెలకొన్నది వైసీపీ నేతలలో.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588